యాదాద్రి కొండ పైన అఖండ దీపారాధన ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల 3

# నిజం చెప్తుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

సామాజిక బాధ్యత కలిగిన ఎమ్మెల్యే దొరకడం మీ అదృష్టం - జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి 3

సూర్యాపేట సోమవారం 12-08-2024 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 3 సంచిక: 169 పేజీలు: 4 వెల: రూ.1/-

# సీతారామ ట్రయల్ సక్సెస్

### రెండో పంప్‌హౌస్ నుంచి ఉప్పొంగిన జలాలు

### రెండేండ్లలో పూర్తిస్థాయిలో సాగునీళ్లిస్తాం.. మంత్రులు ఉత్తమ్, తుమ్మల, పొంగులేటి



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్11( నిజం చెపుతాం న్యూస్ )**

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించాలన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం నెరవేరబోతున్నది. ఈ జిల్లాకు సాగునీళ్లు అందించే సీతారామ ప్రాజెక్టు ట్రయల్న్ విజయవంతమైంది. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కలిసి ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పూసుగూడెం సమీపంలోని వీకే రామవరం వద్ద సీతారామ ప్రాజెక్టు రెండో పంపుహౌస్ ట్రయల్ రన్‌ను స్విచ్ ఆన్‌చేసి ప్రారంభించారు.

అనంతరం కమలాపురం వద్ద నిర్మిస్తున్న మూడో పంపుహౌస్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల15న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించి సీతారామ ప్రాజెక్టు రెండు, మూడు పంపుహౌస్‌లను ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం వైరా మండలంలో నిర్వహించే రుణమాఫీ రైతుసదస్సులో కూడా సీఎం ప్రసంగిస్తారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు పనులను తమ ప్రభుత్వం ప్రాధాన్య అంశంగా తీసుకున్నదని తెలిపారు. ఈ ప్రాజెక్టును రెండేండ్లలో పూర్తిచేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పూర్తిస్థాయిలో సాగునీళ్లు అందిస్తామని చెప్పారు. భూసేకరణ, డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పనులను యుద్ధప్రాతిపదికన చేపడతామని పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్ట్ నిర్మాణంతో ఉమ్మడి జిల్లా ప్రజలు, రైతుల చిరకాల వాంఛ నెరవేరుతున్నదని అన్నారు. గోదావరి జలాలు నాగార్జునసాగర్ ఆయకట్టుకు చేరనున్నాయని వివరించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు చివరి భూములకు సాగర్ నీళ్లు రాని సమయంలో సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను తీసుకొచ్చి ఏన్కూరు ఎన్ఎస్‌పీకి అనుసంధానం చేసి 1.70 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని వెల్లడించారు.

### పాలేరు వరకు గోదావరి జలాలు

సీతారామ ప్రాజెక్టు వల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని మంత్రి తుమ్మల చెప్పారు. ఉమ్మడి జిల్లా ఆయకట్టుకు కృష్ణా జలాలు సకాలంలో రాకపోతే ప్రత్యామ్నాయంగా తక్కువ ఖర్చుతో వైరా లింక్ కెనాల్ ద్వారా గోదావరి నీళ్లను అందిస్తామని వివరించారు. జూలూరుపాడు టన్నెల్ పనులు పూర్తయితే పాలేరు వరకు గోదావరి జలాలు చేరుతాయని పేర్కొన్నారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టుతో ఉమ్మడి జిల్లా రైతుల చిరకాల కోరిక నెరవేరిందని అన్నారు.

అనంతరం మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కలిసి వైరాలో నిర్వహించనున్న రైతు సదస్సు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు జారె ఆదినారాయణ, రాందాస్‌నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, ప్రభుత్వ ముఖ్య సలహాదారు పెంటారెడ్డి, ఎస్పీ రోహిత్‌రాజ్, ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్‌బొజ్జా, స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్‌కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## వరదలకు కొట్టుకుపోయిన తుంగభద్ర డ్యామ్ గేట్..

**బెంగళూరు : ఆగస్ట్11( నిజం చెపుతాం న్యూస్ )**

కర్ణాటక రాష్ట్రం పరిధిలో ఉన్న తుంగభద్ర డ్యామ్ గేట్ వరద ఉధృతికి కొట్టుకుపోయింది. రాత్రి హెూస్పేట వద్ద చైన్ లింక్ తెగడంతో 19వ గేట్ కొట్టుకుపోయినట్లు అధికారులు నిర్ధారించారు. దీంతో రాత్రి నుంచి లక్ష క్యూసెక్కుల మేర నీరు వృథాగా పోతోంది. 60 టీఎంసీల నీరు వృథాగా పోతుంది. కొట్టుకుపోయిన గేటు నుంచి 75 వేల క్యూసెక్కులు వృథాగా పోతోంది. కొట్టుకుపోయిన గేటుపై భారం పడకుండా మరో 7 గేట్ల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కొట్టుకుపోయిన గేటు సహా 8 గేట్ల నుంచి లక్ష క్యూసెక్కుల మేర నీరు వృథాగా పోతోంది.

కర్ణాటక శివమొగ్గలో కురిసిన భారీ వర్షాలకు తుంగభద్ర డ్యామ్‌కు వరద నీరు పోటెత్తింది. తుంగభద్ర నుంచి సుంకేశుల ప్రాజెక్టుకు లక్ష క్యూసెక్కుల వరద కొనసాగుతోంది. వరద ఎక్కువగా ఉండడంతో మరమ్మతులకు ఆటంకం కలుగుతోంది. తుంగభద్రలో వరద తగ్గాక అధికారులు మరమ్మతులు చేపట్టనున్నారు. రోజుకు 9 టీఎంసీల చొప్పున 60 టీఎంసీలు అధికారులు ఖాళీ చేయనున్నారు. ప్రాజెక్టులో 60 టీఎంసీలు ఖాళీ చేశాక కొత్త గేటు ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

## రైలు ఢీకొని తండ్రి, ఇద్దరు కూతుళ్ల మృతి

**మేడ్చల్ : ఆగస్ట్11( నిజం చెపుతాం న్యూస్ )**

జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. గౌడవెల్లి రైల్వేస్టేషన్ వద్ద రైలు ఢీ కొని తండ్రి, ఇద్దరు కుమార్తెలు మరణించారు. రాఘవేంద్రనగర్‌కు చెందిన రైల్వే లైన్‌మెన్ కృష్ణ(%వాఱఅవఎవఅ ఖతీఱంష్ట్రఱఖ%) ఆదివారం తన ఇద్దరు కూతుళ్ల ను విధుల్లోకి వెళ్తూ వెంట తీసుకెళ్లాడు. రైలు ట్రాక్ (%=ఖఱశ్రీఋఎ ఎతీఋఎ౬%)పై వారిని కూర్చోబెట్టి పనిచేస్తుండగా దూసుకొచ్చిన రైలు ముగ్గురినీ ఢీ కొట్టింది. దీంతో తండ్రి, ఇద్దరు కూతుళ్లు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




## చంద్రబాబుతో స్పీకర్ ప్రసాద్ కుమార్ భేటీ

**హైదరాబాద్,ఆగస్ట్11(నిజంచెపుతాం న్యూస్ )**



ఏపీ సీఎం ఎన్ చంద్రబాబు నాయుడుతో తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ భేటీ అయ్యారు. ఆదివారం జూబ్లీ హిల్స్‌లోని చంద్రబాబు నివాసంలో వారి భేటీ జరిగింది. ఇరువురు నేతలు కొద్దిసేపు మాట్లాడు కున్నారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రతినిధులు జారీ చేసే లేఖలను ఆమోదించాలని స్పీకర్ కోరారు. ఈ మేరకు తగు చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు స్పీకర్ శాలువ కప్పి సత్కరించారు. అదే విధంగా చంద్రబాబు కూడా స్పీకర్‌ను గౌరవించారు.



## మరో రెండు రోజుల పాటు వర్షాలు..

**హైదరాబాద్, ఆగస్ట్11( నిజం చెపుతాం న్యూస్ )**

తెలంగాణలో మరో రెండు రోజులపాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉపరితల ఆవర్తనం, బలమైన నైరుతి రుతుపవనాల కారణంగా రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. రాష్ట్రంలోని నిర్మల్, భూపాలపల్లి, ములుగు, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో బలమైన ఈదురు గాలులు కూడా వీచే అవకాశం ఉంది. ఈ మేరకు వర్షం కురిసే అవకాశం ఉన్న జిల్లాలకు ఎల్లోఅలర్ట్ జారీ చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో సాయంత్రం తర్వాత జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. మధ్యాహ్నం కాస్త ఎండ కాసినా సాయంత్రానికి వాతావరణం చల్లబడి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలోని కొమురంభీం, మహబూబాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, ఖమ్మం, సూర్యాపేట, యాదాద్రి-భువనగిరి, మహబూబ్ నగర్, మంచిర్యాల, సిద్దిపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి.

# మాజీ విదేశాంగ మంత్రి నట్వర్ సింగ్ కన్నుమూత

**బెంగళూరు : ఆగస్ట్11( నిజం చెపుతాం న్యూస్ )**

మాజీ విదేశాంగ శాఖ మంత్రి కే నట్వర్ సింగ్ (93) సుదీర్ఘకాలం అనారోగ్యంతో బాధపడుతూ శనివారం పొద్దుపోయిన తర్వాత మృతి చెందారు. మాజీ విదేశాంగ శాఖ మంత్రి కే నట్వర్ సింగ్ (93) సుదీర్ఘకాలం అనారోగ్యంతో బాధపడుతూ శనివారం పొద్దుపోయిన తర్వాత మృతి చెందారు. రాజస్థాన్ లోని భరత్ పూర్ లో 1931లో జన్మించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నట్వర్ సింగ్ ను 1984లోనే కేంద్ర ప్రభుత్వం పద్మ భూషణ్ పురస్కారంతో గౌరవించింది. యూపీఏ తొలి విడుత ప్రభుత్వంలో విదేశాంగ శాఖ మంత్రిగా పని చేసిన నట్వర్ సింగ్, పాకిస్థాన్ లో భారత్ రాయబారిగా, పలు దేశాల దౌత్యవేత్తగా పని చేశారు.

1966-71 మధ్య మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కార్యాలయంలో సివిల్ సర్వీసెస్ అధికారిగా పని చేశారు. 1980వ దశకంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నట్వర్ సింగ్.. రాజీవ్ గాంధీ మంత్రివర్గంలో మంత్రిగా పని చేశారు. నట్వర్ సింగ్ మరణాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు రణ్ దీప్ సింగ్ సూర్జేవాలా ధృవీకరించారు. నట్వర్ సింగ్ మరణంతో ఆయన కుటుంబానికి దేవుడు శక్తిని ప్రసాదించాలని కోరుతున్నట్లు 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. నట్వర్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. 2004-05 మధ్య మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో విదేశాంగ శాఖ మంత్రిగా నట్వర్ సింగ్ పని చేశారు. 2005లో కేంద్ర క్యాబినెట్ మంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత 2008లో కాంగ్రెస్ పార్టీ నుంచి వైదొలిగారు. సద్దాం హుస్సేన్ ఆయిల్ ఫర్ ఫుడ్ స్కాంలో ఆయన, ఆయన కొడుకు లబ్ధి పొందారన్న వోల్కర్ నివేదికతో నట్వర్ సింగ్ కు, కాంగ్రెస్ పార్టీకి మధ్య దూరం పెరిగింది. 'నెహ్రూ వారసత్వం- చిరస్మరణీయ నివాళి', 'మై చైనా డైరీ 1956-88' అనే పుస్తకాలతోపాటు 'వన్ లైఫ్ ఈజ్ నాట్ ఎనఫ్' అనే తన జీవిత చరిత్రనూ నట్వర్ సింగ్ రాశారు.



## యువ జర్నలిస్టు యోగిరెడ్డి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలి.

**తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షల ఆర్థిక సాయం అందచేయాలి**

**టీ.జె.యు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఎండి.షానూర్ బాబా డిమాండ్**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 11(నిజం చెపుతాం)

వరంగల్ జిల్లాకు చెందిన యువ జర్నలిస్ట్ యోగి రెడ్డి మృతి చెందడం బాధాకరంమని ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షల ఆర్థిక సాయం అందజేసి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక వినాయక చౌరస్తాలో ముందుగా జర్నలిస్ట్ యోగి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

జిల్లా అధ్యక్షులు షానుర్ బాబా మాట్లాడుతూ యువ జర్నలిస్టు యోగి రెడ్డి మృతి చెందడం బాధాకరమైన విషయమని అన్నారు. ప్రభుత్వాలు పాలకులు మారిన జర్నలిస్టు పరిస్థితులు మారటం లేదని ఆ దిశగా ఆలోచించే నాథుడు ఎవరు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమ వృత్తి భద్రత వారి కుటుంబ పరిస్థితులపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. నాటి నుండి నేటి వరకు సొంత ఇల్లు లేక మరణం అనంతరం పార్థివ దేహాన్ని అంతిమ చూపు సైతం చూడలేని పరిస్థితి ఉండటం సమాజంలో ఇంతకంటే విషాదకరమైన పరిస్థితి ఏముంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.యోగి రెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు,ఆర్థిక సాయం అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నపత్తిని మథ్యస్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాస్, శ్రీనివాస్,అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణగిరి ఆలయంలో ప్రభుత్వ విప్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు

**పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ నిర్వాహకులు**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 11(నిజం చెపుతాం)

భువనగిరి మండల పరిధిలోని నమాత్ పల్లి గ్రామంలో గల స్వయంభు శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వాతి నక్షత్రం సందర్భంగా గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహించారు.కాగా పూర్ణగిరి ఆలయంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయనకు పేద ఆశీర్వచనం చేసి, పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నరసింహ ఉపవాసకులు బత్తిని రాములు గౌడ్, మాజీ సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్,ఆలయ మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు హేమెంధర్ గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్,పట్టణ అధ్యక్షులు బందారపు బిక్షపతి,పెరుమల్లి శ్రీధర్ గౌడ్,ముక్కెర్ల మల్లేష్ యాదవ్,వెంకట్ రెడ్డి,ఆలయ పూజారి పవన్ కుమార్ శర్మ,జిల్లా నలుమూల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చల్లూరి మురళీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 11 (నిజంచెపుతాం): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద అంబర్పేట్ కౌన్సిలర్ చల్లూరి మురళీధర్ రెడ్డి,జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానం చేసి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల లింగస్వామి,గుత్త ప్రేమ్ చందర్ రెడ్డి,ముద్దంగుల నరసింహ,ఒట్టి కోటి శేఖర్,పున్నం యాదగిరి, గోల్కొండ ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## 490 కోట్లతో మిర్యాలగూడ నియోజకవర్గంలో 5లిఫ్ట్ ఇరిగేషన్స్. - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 11( నిజం చెపుతాం)

మిర్యాలగూడ నియోజకవర్గం అడవీదేవులపల్లి మండలం చిట్యాల గ్రామంలో నూతన ఎత్తిపోతల పథకముల దున్నపోతు గండి లిఫ్ట్ ఇరిగేషన్ పురోగతిపై ఇరిగేషన్ మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి లి సమీక్ష సమావేశానికి విచ్చేసి ప్రాజెక్టు పరిసరాలను సందర్శించి అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు .. .ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు లి బత్తుల లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా ఇక్కడి రైతులు, ప్రజలు దున్నపోతుల గండి ద్వారా తమకి సాగునీరు అందుతే తమ జీవితాలు మారతాయని ఆశగా ఎదురు చూస్తున్నారు.. గత పాలకులు మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారు కానీ ఈ ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయారు ... ఈ దున్నపోతుల ఎత్తిపోతల పథకం ద్వారా దాదాపు 12వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంది.. అందుకే మన ఇరిగేషన్ మంత్రి వర్యులు గౌ,, శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని అడిగిన వెంటనే స్పందించి నేనే స్వయంగా అక్కడికి వచ్చి రివ్యూ నిర్వహించి దానికి నిధులు మంజూరు చేయిస్తానని మాట ఇచ్చి ఇక్కడికి వచ్చారు .. అంతే కాదు మన మిర్యాలగూడ నియోజకవర్గంలో బొత్తల పాలెం- వాడపల్లి లిఫ్ట్ ఇరిగేషన్, వీర్లపాలెం లిఫ్ట్ ఇరిగేషన్, తోపుచర్ల లిఫ్ట్ ఇరిగేషన్, కేశవపురం- కొండ్రపోల్ లిఫ్ట్ ఇరిగేషన్, మొత్తం 5 లిఫ్ట్ ఇరిగేషన్ లను పూర్తి చేయాలని వారిని కోరడం జరిగింది.. ఈ 5 లిఫ్ట్ ఇరిగేషన్స్ ద్వారా దాదాపు 45వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చు అని అన్నారు.. కావున వీటిని వెంటనే మంజూరు చేసి పూర్తి చేయాలని కోరడం జరిగింది.. అనంతరం మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి లి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం ప్రజలు నా కుటుంబ సభ్యులతో సమానం .. మేము నమ్మకంతో మీ లి ఎమ్మెల్యే బి ఎల్ అర్ కి టిక్కెట్ ఇచ్చాము.. మీరంతా కలసి పోరాడి ఈరోజు మీ శాసనసభ్యుడిగా గెలిపించుకున్నారు .. మాకు అసెంబ్లీలో కలసిన ప్రతిసారి మాకు ఈ ఐదు లిఫ్ట్ ఇరిగేషన్ లు ఇవ్వండి సార్ మా మిర్యాలగూడ రైతులకు మేలు జరుగుతుంది అని అడిగేవారు.. మీరు అడిగిన ఈ ఐదు లిఫ్ట్ ఇరిగేషన్ లను పూర్తి చేసేందుకు అయ్యే 490 కోట్లను వెంటనే మంజూరు చేసి ఏడాది లోపు వాటిని పూర్తి చేయిస్తానని మాట ఇచ్చారు.. ఈ సందర్భంగా గ్రామస్థులు, రైతులు, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## పలు వివాహాదీ మరియు నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమాల్లో పాల్గొని ఆశీర్వదించిన నల్లమోతు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 11( నిజం చెపుతాం)

మిర్యాలగూడ పట్టణము ప్రకాష్ నగర్ కు చెందిన పున్నా నరేందర్ గారి కుమారుడు మరియు కూతురి నూతన పట్టు వస్త్రాల0కరణ మహోత్సవ కార్యక్రమం శ్రీనివాస్ నగర్ గ్రామములో కె ఎస్ ఏ గార్డెన్స్ నందు ఘనంగా జరిగింది. అలాగే దామరచర్ల మండల0 కేశవపురం %-% రామోజీ తండా కు చెందిన ఆడోతూ శోబన్ నాయక్ గారి సోదరుడి వివాహ రిసెప్షన్ మరియు మిర్యాలగూడ పట్టణము రెడ్డి కాలనీ కి చెందిన బొగ్గారపు యాదగిరి గారి కుమారుడి వివాహ రిసెప్షన్ కు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గారు హాజరై నూతన పట్టు వస్త్రాల0కరణ మహోత్సవ కార్యక్రమం లో చిన్నారులను వివాహ రిసెప్షన్ లలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట డి సి ఎం ఎస్ నల్లగొండ జిల్లా వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, తాజా మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, మాడ్గులపల్లి మండలాధ్యక్షులు పాలుట్ల బాబయ్య, పట్టణ బి ఆర్ ఎస్ బీసీ సంఘం నాయకులు పున్నా రాధాకృష్ణ, శ్రీను, చింతకాయల సీతారాములు, చింతకాయల వెంకన్న, అడోతూ వెంకటేశ్వర్లు మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు..

## ఉబ్బపల్లి నాగరాజు కి ఘన సన్మానం

బిజెపి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 11 నిజం చెపుతాం ) ్షరతీయ జనతా పార్టీ జిల్లా దళిత మోర్చా కార్యదర్శిగా నియమితులైన ఉబ్బపల్లి నాగరాజు గారిని మిర్యాలగూడ బిజెపి పార్టీ తరపున ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సన్మాన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాదినేని శ్రీనివాసరావు గారు ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనం మదన్ మోహన్ గారు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్త రెడ్డి గారు ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి శేఖర్ గారు, మహిళా మార్చా రాష్ట్ర కార్యదర్శి కోడేటి సరిత గారు రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కనపర్తి సత్యప్రసాద్ గారు మాజీ వైస్ చైర్మన్ బంటు సైదులు గారు పట్టణ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి గారు ప్రధాన కార్యదర్శి చిలుకూరి శ్యామ్ గారు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు నేరెళ్ల అజయ్ గారు మరియు సీనియర్ నాయకులు బొట్టు సోములు రాజిరెడ్డి బంట్టు గిరి లక్ష్మారెడ్డి నక్క రవి పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పొక్కుల బిక్షం దైవసోములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు.

## తుంగతుర్తి లో ఘనంగా ఊర ముత్యాలమ్మ.. బోనాలు



తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 11 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాలలో ఊర ముత్యాలమ్మ బోనాల పండుగ సందర్భంగా భక్తులు వేకువ జామున నిద్రలేచి తలంటు స్థానమాచరించి, నూతన వస్త్రాలు ధరించి నూతన కుండలలో పాయసం తయారు చేసుకుని, జంతు బలి చేసి ముత్యాలమ్మకు సమర్పించి ఆటపాటలతో డ్యాన్సులతో మైమరిపించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పుంజాల శివశంకర్ గారి జయంతి వేడుకలు



హుజూర్నగర్ ఆగస్టు 11 (నిజం చెపుతాం)

మాజీ కేంద్ర న్యాయశాఖ మంత్రి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన బీసీ నేత పుంజాల శివశంకర్ 95వ జయంతి కార్యక్రమాన్ని హుజూర్నగర్ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ పుంజాల శివశంకర్ గారు అత్యంత పేద కుటుంబంలో జన్మించి ఉన్నత చదువులు అభ్యసించి న్యాయవాదిగా, న్యాయమూర్తిగా, పలు రాష్ట్రాల గవర్నర్ గా కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పని చేశారన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా అనేక చారిత్రాత్మక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆయన జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, కార్యదర్శి బండి నాగేశ్వరావు, వార్డు ఇన్చార్జి మేకల వెంకటేశ్వర్లు, యువజన సంఘం నాయకులు కొట్టు శేఖర్, బీసీ సంఘం సీనియర్ నాయకులు మేకల సైదయ్య, కుక్కునూరి శ్రీనివాస్, తండు వెంకన్న గౌడ్, పుప్పాల రవికుమార్,ఎరబోలు వెంకటరమణ, అన్నపురెడ్డి వసంత రెడ్డి,శాసనాల అంజి శ్రీపాద రంగయ్య,, చామర్తి నాగాచారి, అమరాచారి, బతిని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోగులను పక్కదారి పట్టిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది



హుజూర్నగర్ ఆగస్టు 11 (నిజం చెపుతాం)

హుజూర్నగర్ మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో గత నెల రోజులుగా విష జ్వరాలు ప్రబలటంతో ప్రజలు రోగాల బారిన పడి అల్లాడుతున్నారని ఆ గ్రామానికి చెందిన న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు ఆదివారం విలేకరులకు తెలిపారు. నిబంధన ప్రకారంగా ఏదైనా గ్రామంలో విష జ్వరాలు విజృంభించి నట్లయితే వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్ ను ఆ గ్రామానికి పంపించి రోగుల రక్త నమూనాలు సేకరించి వాటిని జిల్లా కేంద్రానికి పరీక్ష నిమిత్తం పంపించి అట్టి నివేదిక ప్రకారంగా తగిన వైద్యం అందించవలసి ఉన్నది. కానీ గోపాలపురం గ్రామానికి ఇంతవరకు ఎటువంటి ల్యాబ్ టెక్నీషియన్ పంపడం గాని రక్త నమూనాలు సేకరించడం గాని జరగలేదని ఆయన తెలిపారు. ఆయుష్ వైద్య విభాగానికి చెందిన వారికి డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, రక్త కణాల క్షీణత లాంటి రోగాల పట్ల ఎటువంటి అవగాహన ఉండదు. కానీ గోపాలపురం గ్రామానికి ఒక ఆయుష్ వైద్యురాలిని పంపించి ఆమే విష జ్వరాల చికిత్సకు సరైన వైద్యురాలుగా ప్రచారం చేసుకుంటూ ప్రజలను నమ్మించి వారిని తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామంలో నేటి వరకు ఎటువంటి రక్త నమూనాలు సేకరించకుండా ప్రైవేటు ల్యాబ్ కు వెళ్లి పరీక్షలు చేయించుకొని రమ్మని పురమాయించు చున్నారని దాంతో రోగులపై విపరీతమైన ఆర్థిక భారం పడి అప్పుల పాలై అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన వివరించారు. ప్రభుత్వపరంగా వైద్యపరీక్షలునిర్వహించకుండా ప్రైవేటు ల్యాబ్ లకు పంపించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దాని లోని ఆంతర్యాన్ని ఉన్నతాధికారులు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. ఇకనైనా వైద్యశాఖ సిబ్బంది వెంటనే స్పందించి గ్రామంలో అత్యవసర వైద్య శిబిరం ఏర్పాటు చేసి రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేసి వారిని ఆదుకోవాలని ఆయన వైద్య ఆరోగ్యశాఖఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

## నూతన వస్త్రలంకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు11(నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణ పురం మండల కేంద్రానికి చెందిన అడ్వకేట్ రాపర్తి వెంకటేష్ గౌడ్ కుమారులు శ్రీజన్,భూమిక్ ల నూతన వస్త్రలంకరణ కార్యక్రమం నాగోల్ ఈవెంట్ విల్లా ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ వస్త్రలంకరణ కార్యక్రమంలో నారాయణ పురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాపర్తి సురేష్ గౌడ్,కుమార్ గౌడ్,నీళ్ల లింగస్వామి గౌడ్,రాపర్తి సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యత కలిగిన ఎమ్మెల్యే దొరకడం మీ అదృష్టం - జిల్లా కలెక్టర్





మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 11( నిజం చెపుతాం)

మిర్యాలగూడ మండలం అలగడప నందు గల ఈద్గా పరిసరాలలో నేను నా మిర్యాలగూడ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ముస్లిం మైనారిటీ సోదరులు మరియు మత గురువులతో కలసి 2వేల మొక్కలు నాటే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ జిల్లా కలెక్టర్ లి నారాయణ రెడ్డి మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు లి బత్తుల లక్ష్మారెడ్డి -లి విచ్చేసారు.. మొక్కలు నాటిన అనంతరం లి బత్తుల లక్ష్మారెడ్డి లి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో భవిషత్తు తరాల బాగు కోసం మొక్కలు నాటడం చాలా అవసరం.. ప్రస్తుతం ఉన్న పర్యావరణ పరిస్థితులకు భవిషత్తు లో ఉండబోయే పరిస్థితులను తట్టుకునేందుకు మొక్కల పెంపకం ఒక్కటే మార్గం అందుకే మిర్యాలగూడ నియోజకవర్గంలోని ప్రతీ పౌరుడు, కుల, మత, రాజకీయ విబేధాలు లేకుండా ప్రతూక్కరం బాధ్యతగా ఐకమత్యంతో మిర్యాలగూడ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది... ఈ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ వారు 25వేల మొక్కలు నాటేందుకు ముందుకు వచ్చారు.. అలాగే ముస్లిం, మైనారిటీ సోదరులు 2వేల మొక్కలు నాటుతున్నారు .. అలాగే డాక్టర్స్ కూడా ముందుకు వస్తున్నారు .. ఇలాగే సకల జనులు కదిలి రావాలి .. మొక్కలు నాటడం మాత్రమే కాదు వాటి సంరక్షణ చూసుకుంటే భవిష్యత్తులో మనని అవే కాపాడతాయని అన్నారు.. అనంతరం నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు ప్రకటించినా ఆ కార్యక్రమాలు మిర్యాలగూడ లో ముందే నిర్వహించారు అని ప్రజలు చెప్తుంటే చాలా సంతోషంగా ఉండేది.. ఇలాంటి సామాజిక బాధ్యత కలిగిన శాసనసభ్యులు దొరకడం మీ అందరి అదృష్టం అని అన్నారు.. వారు చెప్పినట్టుగా భవిషత్తు మిర్యాలగూడ కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటి ఐకమత్యంతో పనిచేయాలి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వ్యాస రచన పోటీలు

### లి స్పోకెన్ ఇంగ్లీష్ టైనర్, సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 11( నిజం చెపుతాం) చస్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వ్యాస రచన పోటీలను నిర్వహించనున్నట్టు స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ పేర్కొన్నారు. 6 నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని ప్రకటించారు. "భారత స్వాతంత్ర్య సముపార్జన సాధనలో మహాత్మాగాంధీ పాత్ర" ( ద రోల్ ఆఫ్ మహాత్మాగాంధీ అటెయినింగ్ ఫ్రీడమ్ ఫర్ ఇండియా) " అంశంపై ఆరు ఏ-4 సైజ్ పేపర్ లకు మించకుండా ఇంటి వద్ద నుంచి లేదా ఉపాధ్యాయుల సమక్షంలో వ్యాసం రాసి తమకు పంపాలని కోరారు. ఉత్తమ వ్యాసాలను ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నట్టు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని పాఠశాలల్లో చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియం విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనవచ్చని తెలిపారు. వ్యాసాలు రాసిన అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్/ సంబంధిత తరగతి ఉపాధ్యాయుడు/ తల్లిదండ్రులచే ధ్రువీకరణ చేయించుకున్న వ్యాసాలను న్యూ మున్సిపల్ కాంప్లెక్స్ లో డైమండ్ బేకరీ పక్కన ఉన్న ఎం.ఎస్. మొబైల్స్ లో ఆగస్టు 14వ తేదీ సాయంత్రం 7 గంటల లోపు అందజేయాలని కోరారు. వ్యాసం రాసిన పేపర్ పై భాగంపై పేరు, తండ్రి పేరు, తరగతి, ఫోన్ నెంబర్, స్కూల్ పేరు, పాఠశాల నెంబర్ కచ్చితంగా రాయాలని కోరారు. ఉత్తమ వ్యాసాలను అందించిన విద్యార్థులకు జ్ఞాపికలు, పతకాలను అందజేయనున్నట్టు హమీద్ షేక్ పేర్కొన్నారు.

## రైతులు దీర్ఘకాలిక రుణాలను సద్వినియోగం చేసుకోవాలి -పిఎసిఎస్ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి



చౌటుప్పల్,ఆగష్టు11(నిజంచెపుతాం):

చౌటుప్పల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా దీర్ఘకాలిక ఋణాలు అనగా మేకల పెంపకం,గొర్రెల పెంపకం,కోళ్ల ఫారం ట్రాక్టర్లు,వరి కోత మిషన్లు, పట్టుపురుగుల పెంపకం,పాలి హౌస్,పందిరి కూరగాయల పెంపకానికి రుణాలు అందజేయనున్నట్లు సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డితెలిపారు. రుణాలు కావలసిన రైతులుసంఘ కార్యాలయంలో సంప్రదించాలని తెలియజేశారు.

## తోటి స్నేహితుల మధ్య జన్మదిన వేడుకలు



రాజాపేట,ఆగస్టు 11(నిజంచెపుతాం)

రాజాపేట ఉన్నత పాఠశాల 1982 - 83 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థి ఐన ఇంజ మల్లేష్ జన్మదిన పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్ మౌలాలి హౌసింగ్ బోర్డ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తోటి స్నేహితులతో కలిసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నాడు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి మీత్రులు గాండ్ల నర్సింగరావు,ఎం. సత్యనారాయణ దాస్,నీరటి బాలు, ఊట్కూరు రమేష్,మేడి కిష్టయ్య, బి సురేష్ రెడ్డి,సోమసాని వెంకటేశం ,కే చంద్రయ్య,బచ్చలి యాకుబ్ రాజు, బోజు శ్రీనివాస్, అంకతి రాజు, గొట్టం ఉపేందర్రెడ్డి, పివి బాలు, పి బాలు, పి రామచంద్ర గుప్తా ,ఇమ్మడి శ్రీనివాస్ గుప్తా, హౌసింగ్ బోర్డ్ ఫోర్త్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొలిపాక అంజయ్య , అనిల్ గుప్తా పారిశ్రామికవేత్త తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా గిరిప్రదక్షిణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, ఆగష్టు11(నిజంచెపుతాం) యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా ఆదివారం ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా సామూహిక గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు.ఈ గిరిప్రదక్షిణలో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.ముందుగా పాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి,జై భోలో లక్ష్మీనరసింహస్వామి అంటూ,భజనలు చేస్తూ,యధా ఋషి వద్ద నమస్కరించి ఈ గిరిప్రదక్షిణ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఈవో భాస్కరరావు, అధికారుల, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కుర్మ గూడెం గ్రామంలో శ్రీ బీరప్ప కుర్మ సంఘం నూతన కమిటీ ఎన్నిక



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 11(నిజం చెపుతాం)

భువనగిరి మండల పరిధిలోని కుర్మ గూడెం గ్రామంలో శ్రీ బీరప్ప కుర్మ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజు బీరప్ప కుర్మ సంఘ భవనంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని నియమించడం జరిగింది. నూతన అధ్యక్షులుగా సోమ వెంకటేష్, ఉపాధ్యక్షులుగా,మోటే చందు, సహాయ ఉపాధ్యక్షులుగా సోమ జంగయ్య, కోశాధికారిగా కడెం సత్యనారాయణ, కార్యదర్శిగా దయ్యాల మల్లేష్,సహాయ కార్యదర్శిగా జనా మల్లేష్,గౌరవ సభ్యులుగా చంద్రయ్య,రమేష్,రాజు, అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోని సంఘ సభ్యులు అందరూ కలసి తీర్మానించము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్మ గూడెం బీరప్ప కుర్మ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## యాదాద్రి కొండ పైన అఖండ దీపారాధన ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల




యాదగిరిగుట్ట ఆగస్టు11(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో అఖండ దీపారాధన జ్యోతిని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దంపతులు ఆదివారం వెలిగించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షెడ్డులో కొబ్బరికాయలు కొట్టే స్థలం ఏర్పాటు చేయడంతో పాటు అఖండ దీపారాధన ఏర్పాటు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లన్ తీగల్ లక్ష్మీ నరసింహ చార్యులు అర్చకులు పూజలు నిర్వహించగా ఈవో భాస్కరరావు చైర్మన్ నరసింహమూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారులని ఆశీర్వదించిన ప్రముఖ నాయకులు



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు11(నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన రాపర్తి ప్రదీప్ గౌడ్ బీజేవైఎం మునుగోడు అసెంబ్లీ కన్వీనర్,హైదరాబాద్ లోని వనస్థలిపురం లో గల కర్నాటి గార్డెన్స్ లో జరిగిన తన మేనకోడలు,మేనల్లుడు.. రీత్విక గౌడ్,ఆరుష్ రాఘవ గౌడ్ నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన బిజెపి మునుగోడు అసెంబ్లీ కన్వినర్ దూడల బిక్షం గౌడ్,కాంగ్రెస్ జిల్లా నాయకులు ఉప్పల లింగస్వామి,ఈకార్యక్రమంలో పాల్గొన్న బిజెపి,కాంగ్రెస్ నాయకులు దాసోజు వెంకటాచారి,దిండు భాస్కర్ గౌడ్,గోల్లూరి యాదగిరి,ఆరుట్ల వేంకటేష్,పున్న గిరి,ఉష్కాగుల గిరి,ఉప్పల నాగరాజు,పబ్బు వంశీ,పల్లె ఆనంద్,కోగురి శ్రవణ్,తౌర్పునూరి దయాకర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధిని చెక్కులను అందించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



11 ఆగస్టు నకిరేకల్ ( నిజం చెప్తాం )అనారోగ్యంతో బాధపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూర్కైన నకిరేకల్ నియోజకవర్గం పరిధిలోని చిట్యాల , నార్కెట్పల్లి మండలాల గ్రామాలకు చెందిన 213 లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహయనిధి కింద మంజూరైన 64 లక్షల, 11వేల రూపాయల చెక్కులను ఆదివారం నాడు నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు లబ్ధిదారులకు అందజేశారు

## ఆంబోతు తండా,బోనాల ప్రత్యేకత



సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు11(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం ఖోర్లగడ్డ తండా,గ్రామపంచాయతీ పరిధిలోని ఆంబోతు తండా ప్రతి ఏటా శ్రావణ మాసంలో ఆంజనేయ స్వామి పూజ అనంతరం రేణుక ఎల్లమ్మ అమ్మవారి బోనాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుంది.ఈ తండ యొక్క ప్రత్యేకత గతంలో ఈ తండా నాయకుడుగా కీర్తిశేషులు నందియా నాయక్,బిచ్చ నాయక్,జగ్న నాయక్,రమణా నాయక్, వార్డెన్,సామా నాయక్,స్ఫూర్తితో తండాలో అత్యంత స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగాలను నిర్వహించడం,అదేవిధంగా హైదరాబాదులో టిఫిన్ సెంటర్స్ నడిపించడం ఈ తండా యొక్క ప్రజల గొప్పతనం.ఈ ఆంజనేయస్వామి రేణుక ఎల్లమ్మ దయతో మాకు ఇలా మంచి జరుగుతుందని తమ మెక్కులను ప్రతి సంవత్సరం బోనాలతో తమ కోరికలను తీర్చుకుంటారు.ప్రభుత్వ ఉద్యోగస్తులు బధ్యానాయక్ మెతియా నాయక్,మధు నాయక్, రాములు,శంకర్,డాక్టర్ శంకర్ గోవర్ధన్,సంజీవ్,బాలాజీ,నరేష్, విజయ్ ఫోమా,కిషన్ తార్య,తదితర తండ వాళ్లు అనేక ప్రభుత్వ ఉద్యోగాలను ఒక మంచి స్థాయిలో చేస్తూ మంచి గుర్తింపును పొందుతున్నారు.సామా నాయక్, రమణ నాయక్ వార్డెన్గగా రాణిస్తూ తండ ప్రజలను జాగ్రత్త చేయడంలో తమ యొక్క శక్తి సామర్థ్యాలను భావితరాలకు అందించేలాగా కృషి చేశారు.పరమత సహనంతో పాటు బంజారలూ తమ సాంప్రదాయాన్ని ఎన్నడు మర్చిపోరు ఈ పండుగ తెల్లారి శీతల భవానిని ప్రత్యేకంగా పూజ చేస్తారు బ్రాహ్మన్స్ లాగానే నామ్యా నాయక్ పూజారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పూజిస్తారు. సితల భవాని పూజించడం ద్వారా పవిత్రంగా భావించే ఆవులు మేకలు వాటికి ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా చూడాలని ప్రార్థిస్తారు. ప్రతి సంవత్సరం జరపకపోయినా అప్పుడప్పుడు జరిపిస్తారు ఇది 9 రోజుల పవిత్రంగా భావించే తీజ్ పండుగ ప్రత్యేకంగా బంజారా మహిళలకు సంబంధించింది పెళ్ళికాని అమ్మాయిలకు ఈ పండుగ సందర్భంగా వారికి మంచి వరుడు దొరకాలని మంచి విద్యాబుద్ధులు ప్రసాదించాలని అమ్మవారిని మొక్కడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తండా నాయకులు, యువకులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ సందర్బంగ ..



25వ వార్డ్ శ్రీ శ్రీ శ్రీ ఊరలిలిలి
సూర్యాపేట ఆగస్టు 11 నిజం చెపుతాం న్యూస్
ముత్యాలమ్మ తల్లి ఆలయం.
48 వార్డ్ కోట మైసమ్మ ఆలయం,
16 వార్డ్ ముత్యాలమ్మ తల్లి ఆలయం,
%ఖు% అన్నారం ముత్యాలమ్మ తల్లి ఆలయం,లి

టేకుమట్లలి గ్రామాలలో శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనిప్రత్యేక పూజలు నిర్వహించిన %భూజజ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూశ్రీ ఊర ముత్యాలమ్మ అమ్మవారి చల్లని చూపుతో రైతులు పాడిపంటలతో యువత శక్తి సామర్థ్యాలతో మహిళలు ఆర్థిక స్వావలంబనతో పేదల జీవన ప్రమాణాలు మెరుగుదలతో ఉండాలని కోరుకున్నారు.అమ్మవారి చల్లని చూపులు దీవెనలు సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు మరియు యావత్ తెలంగాణ రాష్ట్రం సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకుంటూ మహిళలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన %భూజజ% ప్రధాన కార్యదర్శి మరియు తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి డాక్టర్ రామ్మూర్తి గట్టు శీను ఇతరులు పాల్గొన్నారు

## సూర్యాపేటలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీలలో టి యు డబ్ల్యూ జే (ఐ జేయు)రాష్ట్ర సభలు



టి యు డబ్ల్యూ జే (ఐ జేయు)రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు
సూర్యాపేట ఆగస్టు 11 నిజం చెబుతాం న్యూస్

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అనుబంధం... %ఎ%9/2014) రాష్ట్ర సభలు ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీలలో సూర్యాపేటలో నిర్వహిస్తున్నట్లు టి యు డబ్ల్యూ జే ఐ జే యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కోల నాగేశ్వరరావు, డాక్టర్ బంటు కృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మిక్కిలినేని శ్రీనివాసరావు లు తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ సమావేశంలో వారు మాట్లాడారు. తమ యూనియన్ ఏర్పడిన 67 సంవత్సరాలుగా జర్నలిస్టుల పక్షాన అనేక సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ జర్నలిస్టుల హక్కులు, బాధ్యతలు కోసం పోరాటం చేస్తున్నామని చెప్పారు. సూర్యాపేటలో గతంలో ముఖ్యమంత్రులుగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి లను ఆహ్వానించి రాష్ట్ర మహాసభలను సూర్యాపేటలో జరిపిన ఘనత తమ యూనియన్ కు దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు హయాంలో తొలిసారిగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ సౌకర్యం, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి హయాంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించిన ఘనమైన పోరాట చరిత్ర ఐజేయు ది అన్నారు. మూడవసారి కూడా రాష్ట్ర యూనియన్ సభలను సూర్యాపేటలో నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈసారి కూడా రాష్ట్ర సభలను విజయవంతం చేయడానికి సహకారం అందించాలని కోరారు. ఇంకా ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఎలక్ట్రానిక్ మీడియా సూర్యాపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బత్తుల మల్లికార్జున్, రెబ్బా విజయకుమార్, సిరికొండ సైదులు, కోశాధికారి తల్లాడ చందన్, ముషం హరి, దిశ ఉట్కూరి రవీందర్, ఫణి నాయుడు, వార్త శ్యాం కుమార్, దేవరశెట్టి వేణుమాధవ్, హెచ్ఎంటీవీ నాగరాజుగౌడ్, ఏబీఎన్ మల్లేష్ గౌడ్,%ాచీ%9 న్యూస్ ఛానల్ పాషా, షేక్ అహ్మద్ పాషా గుడి పూరి రామకృష్ణ గౌడ్, జనార్ధన చారి, మధు, కొండ్లె కృష్ణయ్య, శిరం శెట్టి ఆనంద్, బొల్లెద్దు వెంకటరత్నం, ఉయ్యాల నరసయ్య గౌడ్, పల్లె మణి బాబు, నాగరాజు, రామకృష్ణ, నరేందర్, కొండా శ్రీనివాస్, తండు వెంకటేష్ గౌడ్, ప్రవీణ్, జహీర్, రమేష్, వాసా చంద్రశేఖర్, రామచంద్ర రాజు, కాటం గౌడ్, సుమన్, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 27 లిఫ్ట్ ను వెంటనే ఆన్ చేయాలి-

**నేరేడుచర్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు. అరిబండి సురేష్ బాబు.**

నేరేడు చర్ల 11(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండలం లో మేడారం దగ్గర వున్న %ూా% 27 లిఫ్ట్ ని వెంటనే ఆన్ చేయాలి. సాగర్ ఎడమ కాల్వ వదలి చాలా రోజులు అయిన ఇంతవరకు లిఫ్ట్ స్టార్ట్ చేయలేదు.లిఫ్ట్ కింద అన్ని చెరువులు నీరు లేక వెల వెల లాడుతున్నాయి.నీరు లేక చాలా మంది పొలాలు నాట్లు వేయలేదు. బోర్ లు వున్న వాళ్లు కొద్ది మంది నాట్లు వేసిన చెరువుల లో నీళ్లు లేక కొంచమే పారుతున్నాయి. రైతులు ఇబ్బంది పడుతున్నారు. సాగర్ గేట్లు ఎత్తి దిగువకు వదిలిన, %ూా%27 లిఫ్ట్ మాత్రం ఇంతవరకు ఆన్ చేయలేదు. గత ప్రభుత్వం లో మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి గారు లిఫ్ట్ మరమ్మత్తు ల కోసం డబ్బులు కూడా విడుదల చేసారు. మోటార్ లు రిపేర్ లు ఉన్నాయని చెప్తూ వున్నారు. ఇంతవరకు అధికారులు పట్టించుకోక పోవడం దారుణం. దయచేసి ఇరిగేషన్ శాఖ మంత్రి మీరైనా చొరువ తీసికొని రైతుల అవసరాల దృష్ట్యా వెంటనే మరమ్మత్తులు చేయించి నీటిని విడుదల చేయించ గలరు.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట



కేటీ అన్నారంలో ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

సూర్యాపేట ఆగస్టు 11 నిజం చెపుతాం న్యూస్


ముత్యాలమ్మ తల్లి పండుగ (బోనాలు) తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట మండలంలోని కేటీ అన్నారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ముత్యాలమ్మ తల్లి, పోతురాజు ల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయన ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలు కలిగి అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామ ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హోమం, చండీ హోమం, యాగం, మహా పూర్ణవతి, అత్యంత వైభవోపేతంగా కన్నులపండువగా నిర్వహించారు. గోమాత దర్శనం అనంతరం అన్నదానం గ్రామ ప్రజలకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షఫీ ఉల్లా, వెలుగు వెంకన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్లు తండు శ్రీనివాస్ గౌడ్, వల్దాస్ దేవేందర్, పిల్లల రమేష్ నాయుడు, గట్టు శీను స్వామి నాయుడు, ఫారుక్, మాజీ సర్పంచ్ బైరెడ్డి భీమిరెడ్డి, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పాత నేరేడుచర్లలో దొంగలు హల్ చల్.

**50 వేల రూపాయల నగదు అపహరణ.**

**ఇంటి యజమాని ఊరికి వెళ్లడంతో దొంగలు పడ్డారు.**




నేరేడు చర్ల 11 /నిజం చెపుతాం న్యూస్:

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో పాత నేరేడుచర్ల గ్రామంలో దొంగల బీభత్సం నూకల జానకమ్మ ఇంట్లో 50 వేలు నగదు రెండు తులాల బంగారం ఏడు తులాల వెండి దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తులుఇంటి యజమాని నూకల జానకమ్మఊరికి పోయి వచ్చేసరికి రాత్రి సమయంలో దొంగతనం జరిగిందని స్థానికుల ఆరోపణ నూకల జానకమ్మ బంధువుల ఫంక్షన్ ఉండటంతో పెనపహడ్. మండలం నారాయణ గూడెం గ్రామం వెళ్లేసరికి దొంగతనం జరిగిందని నూకల జానకమ్మ తెలిపారు నూకల జానకమ్మ ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న నేరేడుచర్ల పోలీసులు వివరణ ఇచ్చారు సూర్యాపేట జిల్లా నుంచి క్లూస్ టీం సభ్యులు వచ్చి తనిఖీ చేపట్టారు.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లి పండగ (బోనాలు



**సూర్యాపేట ఆగస్టు 11 నిజం చెపుతాం న్యూస్**

**25 వార్డు ముత్యాలమ్మ తల్లి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన 40 వ వార్డు సావిత్రి రాజబాబు కార్యక్రమానికి ఆయన ఆదివారం ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు సూర్యాపేట ప్రజలందరినీ చూడాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు కలిగి అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ముత్యాలమ్మ తల్లిని కోరుకున్నారు ఇతర మహిళలు పాల్గొన్నారు**

## మోదీ కొనసాగడమంటే దేశం కుల,మత,ప్రాంతాల వారీగా విచ్ఛిన్నం కావడమే.



సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు.


నేరేడుచర్ల 11 నిజం చెపుతాం న్యూస్:

భారత కమ్యునిస్టు పార్టీ అనుబంధ ఏఐవైఎఫ్ నేరేడుచర్ల పట్టణ కమిటీ సమావేశం కు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశాన్ని బడా వ్యాపారుల చేతుల్లో పెట్టిన మోదీ ప్రభుత్వం వారికి వత్తాసు పలుకుతోందని విమర్శించారు. బడాబాబులు చేసిన 16లక్షల కోట్లు అప్పులను మోదీ రద్దు చేశారనీ చెప్పారు దేశంలో 700 మంది 43 లక్షలు అప్పులు తీసుకున్నారని తెలిపారు.దేశ సంపద కొద్ది మంది చేతుల్లోనే పోగుపడిందనీ,వాటిని పేదలకు పంపిణీ చేయాల్సి వుందన్నారు.కేంద్ర బడ్జెట్ లో ఎపికి నిధుల వరద పారిందని, తెలంగాణ రాష్ట్రానికి మోడీ ఎందుకు మొండి చేయి చూపారని చట్ట సభల్లో కమ్యూనిస్ట్ పార్టీ తగు సంఖ్యలో ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల ప్రజా సమస్యలపై చర్చలేకుండా వ్యక్తిగత ధూషణలకే పరిమితమవ్వడం గమనించాలన్నారు.543మంది పార్లమెంట్ సభ్యుల్లో రైతాంగం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నవారెవరూ లేరన్నారు.క్షేత్ర స్థాయిలో బలమైన పునాదులుండాలనీ,అందుకని పార్టీ నిర్మాణ శాఖలు పనిచేయాలని పిలుపునిచ్చారు.సీట్లు తక్కువ వచ్చినంత మాత్రాన అధైర్య పడాల్సిన పనిలేదనీ వందేళ్ల చరిత్ర లో కమ్యూనిస్ట్ పార్టీ ఎన్నో ఉత్థాన పతనాలు చూసిందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పట్టు పెంచుకోవాలనీ,ప్రజా సంఘాలు పెరగాలన్నారు.ప్రజల సమస్యల కోసం పోరాడేవారిని ప్రజలు తప్పక గుర్తిస్తారన్నారు.

రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో భూ కబ్జాలు అసైన్డ్ భూముల హుజూర్నగర్ నియోజకవర్గంలో ఆక్రమణలు జరిగాయనీ, వాటన్నిటివే విచారణ జరిపించాలని కేంద్రం లో ఇండియా కూటమి మెరుగైన ఫలితాలు సాధించిందన్నారు.మోదీపదేళ్లు గా ఆర్ ఎస్ ఎస్,,, విహెచ్ పి ఆలోచన ధోరణి లోనే పాలన సాగిస్తున్నారన్నారు.లౌకికతత్వ ,ప్రజాస్వామ్యం అమలు జరగాలన్నదే కమ్యూనిస్టుల ఆకాంక్షన్నారు.మోదీ తన అధికారంతో కాశ్మీర్ 370 అధికరణతో చిచ్చుపెట్టారనీ, మైనారిటీ ల మనోభావాలు దెబ్బతీసారన్నారు.రిజర్వ్ బ్యాంకును నిర్వీర్యంచేసారనీ,ప్రణాళిక సంఘం రద్దుచేసి నీతి ఆయోగ్ తెచ్చారని చెప్పారు.వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రి లపై అవినీతి ఆరోపణలతో వేధింపులకు పాల్పడుతున్నారనీ ఆరోపించారు.ఢిల్లీ ముఖ్యమంత్రిని జైలుపాలుచేశారనీ,రాష్టాలకు సహాయ నిరాకరణతో నిధులివ్వడం లేదనీ,మమతా బెనర్జీస్టాలిన్ ,కేరళలో పినరయ్ విజయన్ ప్రభుత్వానికి నిధులివ్వని పరిస్థితివుందన్నారు.వాయనాడ్ లో 400మంది మృతి చెందారనీ,కేంద్రం కక్షగట్టి నిధులివ్వడం లేదన్నారు.మణిపూర్ లో తన విధానాలను వ్యతిరేకించిన మహిళలను వేధించారనీ చెప్పారు.మోదీ ప్రభుత్వం దేశంలో ఏ వర్గాన్నీ సంతృప్తిపరచలేకపోయిం దన్నారు. సిపిఐ కార్యకర్తలు మరింత ఉత్తేజంతో పనిచేయాలన్నారు.ప్రజల సమస్యలపై నిత్యం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు తెలంగాణ జిల్లాల్లో 10 లక్షల ఎకరాలు భూములు పంచిన చరిత్ర పార్టీకి వుందన్నారు.

సామాజిక న్యాయం అభివృద్ధి కల్పించే దిశగా పోరాటంచేయాలనీ,పోరాటమే ఎర్రజెండా లక్ష్యమన్నారు.డిసెంబర్ 25 నాటికి పార్టీ ఆవిర్భవించి 100ఏళ్లవుతుం దన్నారు. రాజభరణాలు రద్దు,పేదలకు భూ పంపిణీచేసిందిఒక్కసిపి ఐపార్టీమాత్రమేనన్నారు.అసంఘటిత కార్మికుల హక్కులను కాపాడడంపనిభద్రత కల్పించేందుకు పోరాడిందన్నారు.రైతు వ్యతిరేక విధానాలపై పోరాటం చేశామనీ,ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, దోమకొండ సురేష్ కర్నాటి నర్సిరెడ్డి సమితి సభ్యులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో భద్రత పరిశీలించిన జిల్లా సెక్యూరిటీ సిబ్బంది.




సూర్యాపేట ఆగస్టు 11 నిజం చెపుతాం న్యూస్ స్వతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా జిల్లా పోలీసు భద్రత చర్యలు చేపట్టిన సందర్భంగా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు వేడుకలు నిర్వహించనున్న జిల్లా కేంద్రంలో సెక్యూరిటీ సిబ్బంది భద్రత తనిఖీలు చేశారు. సెక్యూరిటీ సిబ్బంది పోలీస్ డాగ్ తో జిల్లా కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. హైటెక్ బస్టాండ్, కొత్త బస్టాండ్, ఫ్లై ఓవర్, పాత బస్టాండ్, పరేడ్ గ్రౌండ్ కు వచ్చే రోడ్డు మార్గాలను, పాత భవనాలు, రద్దీ ప్రదేశాలు తనిఖీ చేశారు. స్వతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరవుతున్న ముఖ్య అతథులు, విద్యార్థులు, పౌరులు, ప్రజాప్రతినిధులు, అధికారుల రక్షణలో భాగంగా ఈరోజు తనిఖీలు నిర్వహించాం అని సెక్యూరిటీ సిబ్బంది పేర్కొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలే ఎన్నడ నెరవేరుస్తారు.

**కెసిఆర్ తన కుటుంబం చేసిన అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి.**

**రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ సూటి ప్రశ్న.**




పాలక వీడు 11(నిజం చెపుతాం న్యూస్):

కాంగ్రెస్ పార్టీ పదేపదే బి ఆర్ ఎస్ ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తుంది తప్ప వాటిపై చర్యలకు ఆదేశాలు ఎందుకు ఇవ్వటం లేదని సిపిఎం పార్టీ పాలకవీడు మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ ప్రశ్నించారుఈరోజు పాలకవీడు మండల కేంద్రంలో పార్టీ మండల కమిటీ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి వాగ్దానాలన్నిటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలతోపాటు అనేక రకాలైనటువంటి హామీలను ప్రజలకు ఇచ్చారని వారిని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు57 సంవత్సరాల లోపు ఉన్న మహిళలకు 2500 ఇస్తామని చెప్పారు ఎప్పుడు అమలు చేస్తారు?

నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు ఎప్పటిలోగా ఇస్తారు అదేవిధంగా వితంతు వృద్ధాప్య పెన్షన్ 4000 ఇస్తామని చెప్పారు ఎప్పటికల్లా ఇస్తారు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పారు ఎప్పటి లోపు ఇస్తారు కేవలం ఒకటి రెండు హామీలు అమలు చేసి మిగతా హామీల విషయంలో కమిటీల పేరు తో కాలయాపన చేస్తూ కెసిఆర్ కుటుంబం యొక్క అవినీతిని బూచిగా చూపిస్తూ వాటిపై ఎంక్వయిరీ చేయకుండా పదేపదే వల్లే వేస్తూ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయటం తగదని ఆయన అన్నారు కేసీఆర్ తన కుటుంబం యొక్క అవినీతిపై విచారణ ఆదేశిస్తూ ఇచ్చిన హామీల అమలుపై శ్రద్ధ వహించి అమలు చేయాలని ఆయన కోరారు

ధరణి పోర్టల్ ద్వారా అనేక అవకతవకలు జరిగాయని దానివల్ల రైతాంగానికి తీవ్ర నష్టం జరిగిందని మీరు కూడా దాన్ని దృష్టిలో పెట్టుకుని ధరణి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారని ఇప్పటివరకు అనేకమంది ఆశతో ఎదురు చూశారన్నారు మీరు అధికారులకు వచ్చిన తర్వాత సుమారు 8 నెలల పాటు ఎలాంటి రైతుల సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన వాపోయారు ధరణి పోర్టల్ రద్దుచేస్తూ భూమాత తీసుకొస్తామని చెప్పారని ఎప్పటి వరకు తీసుకొస్తారు ఒక టైం బాండ్ లేకుండా ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని ఆయన అన్నారుతెల్ల రేషన్ కార్డుల విషయంలో అర్హులైన వాళ్లందరికీ ఇస్తామని ప్రకటించారు ఇప్పటికీ ఆ ప్రక్రియ ప్రారంభించలేదు గత పది సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వం కొత్తగా పెళ్లయిన వాళ్ళ పేర్లు గాని ఈ మధ్యకాలంలో పుట్టినా కొడుకుల బిడ్డల పేర్లు గాని నమోదుకు అవకాశం లేదని తక్షణమే వారికి అవకాశం కల్పించి నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం అందిస్తామని చెప్పారు అది కూడా అందటం లేదు అందుకనే ప్రభుత్వం పదే పదే కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను చెప్పటమే కాకుండా వారి వైఫల్యాలపై వారి అవినీతిపై విచారణ జరిపిస్తూ మీరిచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముషం నరసింహా పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్ మాజీ ఎంపీటీసీ దొంగల వెంకటయ్యమాజీ సర్పంచ్ గుర్రం ధన మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండగ సందర్భంగా సూర్యాపేట పట్టణలని కుడకుడలో అమ్మవారిని దర్శించుకున్న ...



సూర్యాపేట ఆగస్టు 11 నిజం చెపుతాం న్యూస్ లి

ఏఐసీసీ సభ్యులు రా%శీ% రెడ్డి సర్వతం రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణు రెడ్డి అంజద్ అలీ పట్టణ కాంగ్రెస్ నాయకుడు మరియు స్థానిక కౌన్సిలర్ వేములకొండ పద్మ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అనంత లో గుడ్ లైఫ్ ఫ్యామిలీ క్లినిక్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం




నిజం చొప్పు అనంతపురం పట్టణం రిపోర్టర్ నాగేంద్ర ఆగస్ట్ 11

అనంతపురం సిండికెట్ నగర్ లో గుడ్ లైఫ్ ఫ్యామిలీ క్లినిక్ వారి ఆధ్వర్యంలో డాక్టర్. అశోక్ (సివిల్ అసిస్టెంట్. సర్జన్ ) మరియు డాక్టర్ లక్ష్మీపతి (యమ్. బి. బి. ఎస్ ) గార్లు 300 మంది కి ఉచితంగా షుగర్ టెస్టు మరియు మందులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో గౌస్, అయిషా, బాషా పాలుగోన్నారు.

# సూర్యాపేట జిల్లా కేంద్రంలోని డా: బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం

సూర్యాపేట ఆగస్టు 11 నిజం చెపుతాం న్యూస్ లి

ఈనెల 13న ఢిల్లీ నుండి హైదరాబాదుకు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ రాక

ఊరు చివరన బ్రతికే మాదిగల్ని పేరు చివరకు తీసుకొచ్చి సమాజంలో సమానత్వంతో పాటు ఆత్మ గౌరవన్ని తెచ్చిన ఉద్యమాల సూర్యుడు అభినవ అంబేద్కర్ మాదిగల మహాత్ముడు మాదిగల జాతిపిత మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ సాధకుడులి

%వీ రూ% వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ గారు 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమాన్ని నడిపి అనేక అసమానతలకు వివక్షతలకు నిర్బంధాలకు ఆకలికి నిద్రకు ఓర్చి సామాజిక న్యాయం కోసం పోరాటం చేసి ఆ పోరాట ఫలాలను సమాజానికి అందించి మాదిగల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణను న్యాయపరంగా ఈనెల 1వ తేదీన సుప్రీంకోర్టులో విజయం సాధించి ఈ నెల 13న హైదరాబాదుకు విచ్చేయుస్తున్న సందర్భంగా గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి రుణం తీర్చుకోవడానికి మన మాదిగ జాతి బిడ్డలందరూ ఘనంగా స్వాగతం పలకడానికి తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మాదిగ బిడ్డ ప్రతీ గ్రామం నుండి పదిమంది పది డప్పులు తీసుకొని ఈనెల 13న హైదరాబాదుకు తరలివచ్చి వర్గీకరణ విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలని %వీ రూ% అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ముక్తకంఠంతో పిలుపునివ్వడం జరిగింది



ఈ సమావేశంలో పాల్గొన్నవారు ఎంఎస్పి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల రాష్ట్ర సమన్వయకర్త చింతలపాటి చిన్నశ్రీరాములు మాదిగ  మాదిగ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర కోశాధికారి చింత జాన్ విల్సన్ మాదిగ రాష్ట్ర సహాయఅధికారి ఊటుకూరు జానకిరాములు మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి వలపట్ల కృష్ణ మాదిగ ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు దున్న శ్యామ్ మాదిగ బట్టుగోపి మాదిగ ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు కనుకుట్ల వెంకన్న మాదిగ శ్రీరాములు మాదిగ ఎమ్మెస్పీ జిల్లా నాయకులు దాసరి వెంకన్న మాదిగ పుట్టల మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శిలు సిరిపంగిలింగస్వామి బొడ్డువిజయ్ మాదిగలు ఎమ్మార్పీఎస్ సూర్యాపేటరూరల్ మండలాలు అధ్యక్షులు తాటిపాముల నవీన్ మాదిగ ఆత్మకూర్ ఎస్ మండల అధ్యక్షులు మేడికృష్ణ మాదిగ చివ్వెంలా మండల అధ్యక్షులు సిరి పంగి నవీన్ మాదిగ పెన్ పహాడ్ మండల కన్వీనర్ కొండేటిగోపి మాదిగ జిల్లా ప్రచారకార్యదర్శి ములుగురిరాజు మాదిగ మామిడిమైసయ్య మాదిగ మాదిగ మహిళ సమైక్యరాలు జిల్లా నాయకురాలు మారపల్లి సావిత్ర మామిడి సంధ్య దాసరి వెంకన్న కాటేపల్లి సందీప్ దైద శీను చెరుకుపల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పౌష్టికాహార ఉద్యమం



పార్వతీపురం, ఆగస్టు 11 (నిజం చెపుతాం ప్రతినిధి) :

ఆరోగ్యకరమైన సమాజమే దేశ ప్రగతికి మూలమని, అందుకు పౌష్టిక ఆహారం ఎంతో అవసరమని తలచి చిన్నపిల్లలు, బాలింతలు, బాలికలలో రక్తహీనత నివారణకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతుంది. ప్రజలకు అన్ని పోషకాలతో కూడిన పౌష్టికాహారపు అలవాట్లు పెంచుటకు గాను, వారికి అందు బాటులోకి తీసుకువచ్చుటకు పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లలో బడి తోటలు, ప్రజలు వ్యక్తిగతంగా పెరటితోటలు సాగును ప్రోత్సహిస్తున్నారు. అందుకుగాను విస్తృత ప్రచారం చేస్తూ పాఠశాలల్లోనూ , అంగన్వాడి సెంటర్లలోనూ, ఇంటి వద్ద వ్యక్తిగత అవసరాలకు కావలసిన ఆకుకూరలు, కాయగూరలు సేంద్రియ పద్ధతిలో సాగు చేయుటకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అవసరం మేరకు విత్తనాల కిట్లను పంపిణీ చేయుటకు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే విద్యాశాఖ, మహిళా శిశుసంక్షేమశాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ జారీ చేశారు. వైద్య అధికారులకు కూడా పౌష్టిక ఆహారం విలువలపై ప్రజల్లో అవగాహన కలిగించాలని ఆదేశించారు.

విద్యార్థుల బోధనా ప్రమాణాలపెంపుతో పాటు, ఆహార అలవాట్లలో మార్పులు తీసుకువచ్చి వారికి అందించే ఆహారంలో సేంద్రియ విధానంలో సాగు చేసిన ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు అందించుటకు వీలుగా బడి తోటలు ప్రోత్సహిస్తున్నారు.

రసాయనాలతో పండించిన ఆహార పదార్థాల మూలంగా వివిధ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలలో అవగాహన పెంచి ఇంటి వద్ద మొక్కలు పెంచుటకు స్థలం ఉన్నవారు పెరటి తోటలు , మిద్దె పై మిద్దె తోటలు పెంచుకుంటూ తద్వారా నాణ్యమైన, రసాయన రహిత కూరగాయలు పొందటమే కాకుండా ఆర్థికంగా కూడా చిన్న కుటుంబాలకు కలిసి వస్తుంది.

పౌష్టిక ఆహారాన్ని ప్రోత్సహించడం ద్వారా జిల్లాలో కొంత మేర సమస్యగా రక్త హీనతను సైతం ఆదిగమించుటకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ యోచిస్తున్నారు. బాలింతలు, కౌమార దశ బాలికలు, చిన్నారులు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలలో రక్తహీనత నివారణకు గాను ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా సంపూర్ణ పోషణ క్రింద పౌష్టికాహార వస్తువులను అందజేస్తుంది. గిరి గ్రామాలలో గల గర్భిణీ స్త్రీలకు పోషకాహారం అందించుటకు, మాతృ మరణాలు నివారణకు ప్రత్యేక వసతి గృహాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

ప్రతి పాఠశాలలో బడి తోటలు (కిచెన్ గార్డెన్) నిర్వహించి ఆకుకూరలు, క్యారెట్, బీట్ రూట్, చిక్కుడు వంటి పోషకాహారాలను పండించి మధ్యాహ్న భోజన పథకంలో వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. మునగ, తోట కూర, చుక్క కూర, గోంగూర వంటి కూరలలో ఉన్న పోషక విలువలు స్పష్టంగా తెలియజేయాలని, వాటిని భోజనంలో భాగం కావడానికి అన్ని చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

మునగలో ఉన్న పోషకాహార విలువల నేపథ్యంలో వాటి వివిధ రకాల ఉత్పత్తులు మార్కెట్ లో కిలో వేల రూపాయల్లో ఉందని ఆయన అన్నారు. మునగ వంటి రకాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించి, స్వయం సహాయక సంఘాలు, ప్రజలు ఉద్యమ రూపంలో మొక్కలు నాటడాన్ని చేపట్టాలని ఆయన చెప్పారు. గ్రామాల్లో చెరువు గట్లు, రహదారికి ఇరువైపులా వేసే అవకాశం ఉందని వాటిపై చర్యలు తీసుకోవాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె రామచంద్ర రావును ఆదేశించారు. వంద రోజుల కార్యాచరణలోను దీనిని చేర్చడం, స్వయం సహాయక సంఘాలు ద్వారా మినీ పారిశ్రామిక స్థాయిలో వివిధ ఉత్పాదకాలు తయారు చేయాలని ఆయన సూచించారు. పౌష్టిక ఆహారాన్ని ఉద్యమంగా చేపట్టి, రక్త హీనత దూరం చేసి ఆరోగ్యకర జిల్లాగా చూడాలని జిల్లా కలెక్టర్ ఆకాక్షిస్తున్నారు. ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమై, ఆరోగ్యకర జిల్లాను నెలకొల్పడంలో సహకరించాలి.

## భీమడోలు జన్మభూమి పార్కులో ఆహ్లాదం ఆవిరి





**-నిర్వహణను గాలికి వదిలేసిన గ్రామపంచాయతీ**

ఏలూరు ఆగస్టు 11 : ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు గ్రామ వాసులకు ఆహ్లాదం కరవైంది. గ్రామపంచాయతీ పార్కు నిర్వహణను గాలికి వదిలేసారు. లక్ష రూపాయలు వ్యయంతో 2014లో టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్మించిన పార్కును వైకాపా ప్రభుత్వం గాలికి వదిలేసింది. గత ఐదేళ్లుగా పార్కు నిర్వహణ లేక గ్రామ ప్రజలు ఆహ్లాదానికి దూరమయ్యారు. చెత్తాచెదారాలతో పార్కు నిండిపోయింది. ఆట పరికరాలు మూలన పడ్డాయి టిడిపి శాసనసభ్యులు గన్ని వీరాంజనేయులు 2014లో రు.16 లక్షల నిధులతో ఎన్టీఆర్ జన్మభూమి పార్కును నిర్మించారు.2019 వరకు ఈ పార్కు సందర్శకులతో కళకళలాడింది. గ్రామ ప్రజలకు ఈ పార్కు ఆదివారం సాయంత్రం ఆటవిడుపుగా ఉండేది. పెద్ద సంఖ్యలో గ్రామ వాసులు, పిల్లలు, తల్లిదండ్రులు సందర్శించేవారు. వైకాపా ప్రభుత్వ హయాంలో పార్కు నిర్వాహణ లేకపోవడంతో ఆట పరికరాలు మూలన పడి పార్కు చెత్తాచెదాలతో, గడ్డి పేరుకుపోయి నేడు అధ్వానంగా తయారయింది. దీని గురించి గ్రామపంచాయతీ కార్యదర్శి సూర్యకుమార్ ను నిజం పత్రిక ప్రతినిధి వివరణ కోరడానికి ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో పార్కు నిర్వహణను సరిచేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

## అనంతపురం : రహదారి పై మురుగున్టిటి తో ఇబ్బందులు



నిజ్జం చెప్పు అనంతపురం టౌన్ రిపోర్టర్ నాగేంద్ర ఆగష్టు 11

అనంతపురం నగరంలో నడిమివంక పరిసర ప్రాంతాలలోని వీధులలో కాలువలలోని మురుగునీరు రోడ్ల మీద పారుతోంది. దీంతో స్థానిక ప్రజలు, వాహనదారులు ఆ దారి గుండా ప్రయాణించడానికి. ఇబ్బంది పడుతున్నారు అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు

## నిర్లక్ష్యానికి నిదర్శనం




ఏలూరు ఆగస్టు 11 (నిజం పత్రిక ప్రతినిధి): పల్లెలను పరిశుభ్రంగా నిలిపేందుకు కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ పథకంలో ఘన వ్యర్థాలు సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసింది. భీమడోలు గ్రామంలో చెత్తను సేకరించి ఈ కేంద్రాలకు తరలించేందుకు వృక్షాలు, వాహనాలను అందించింది. గత వైకాపా పాలకులు వీటిని మూలన పడేశారు. దీంతో ఇవి ఎట్ల కింద ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ తిప్పుపొట్టిపోయాయి. మండల కేంద్రమైన భీమడోలు గ్రామం లోని ఎన్టీఆర్ పార్కులో పంప్స్ షెడ్డు వెనుక పడేశారు. ఘన వ్యర్థ కేంద్రంలో చెత్త సేకరణకు వినియోగించాల్సిన రిక్షాలను ఇలా మాలను పడవేయడంతో నిరుపయోగంగా మారాయి. దాదాపు రూ. 15 వేలు విలువైన ఇలాంటి రిక్షాలు దాదాపు నాలుగు నిరుపయోగంగా మారాయి. వైకాపా పాలకుల నిర్లక్ష్యానికి తుప్పు పట్టిన ఈ చెత్త రిక్షాలే నిదర్శనం అంటున్నారు ప్రజలు. దీనిపై మండల స్థాయి అధికారులు పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

## గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి ఎల్లమ్మ ఆలయ కుల వృత్తుల సంఘం అధ్యక్షుడిగా తంగేడి పల్లి శివశంకర్



గండిపేట్, ఆగస్టు 11 (నిజం చెపుతాం): గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి (ఎల్లమ్మ తల్లి) దేవాలయం కులవృత్తుల సంఘం అధ్యక్షుడిగా తంగేడి పల్లి శివశంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆలయ ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కులవృత్తుల సంఘం ఎన్నికను నియమించారు. అధ్యక్షునిగా తంగేడిపల్లి శివశంకర్ ఉపాధ్యక్షుడిగా బొమ్మల శ్రీకాంత్ చారి, ప్రధాన కార్యదర్శి జి. సుధీర్, కోశాధికారి రవికుమార్ గా ఎన్నుకున్నట్లు ప్రతినిధులు రాజు ఉస్తాదు, ఆలయ చైర్మన్ అరవిందు మహేష్, మాజీ చైర్మన్ సత్యం రెడ్డి తెలిపారు. ఆలయ ఈవో శ్రీనివాస్ రాజు, ఆర్.నర్సింగ్ రావు, శివ శంకర్ పటేల్, నాగన్న, చంటిబాబు, శ్రీకాంతులు, పాల్గొన్నారు.

## బోనాలు తెలంగాణ పండుగలకు ప్రతీక





మహేశ్వరం, ఆగస్టు 11 నిజం, న్యూస్ ప్రతినిధి: తెలంగాణలో నిర్వహిస్తున్న బోనాల పండుగలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం గొల్లూరు గ్రామంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణలో నిర్వహిస్తున్న బోనాలు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలుగా ఉంటాయని అన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని ఆమె వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోతు రాజు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ గౌడ్, మాజీ సర్పంచులు మంత్రి రాజేష్, బండారి లింగం నాయకులు దీప్లాల్ చౌహన్, కడమో ని ప్రభాకర్, విద్యాకర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



గండిపేట్, ఆగస్టు 11 (నిజం చెపుతాం): హైదరాబాద్ నగరంలో మౌలిక వసతుల కల్పనకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం గుడిమల్కాపూర్ లో కమ్యూనిటీ హాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'దేశంలోనే హైదరాబాద్ అత్యంత ప్రాముఖ్యత ఉన్న నగరం, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం హైదరాబాద్ అని తెలిపారు. హైటెక్ సిటీ ప్రాంత అ భివృద్ధిపై చూపిస్తున్న శ్రద్ధ, పాత నగరం పై ద్రుష్టి సారించడం లేదని, గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం పాతనగరం అభివృద్ధినీ పట్టించుకోవడం లేదన్నారు. బస్తీల్లో రోడ్ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, వంటి అనేక మౌలిక వసతులను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవర వంశీ తో పాటు నాయకులు పాల్గొన్నారు.

## జి.పుల్లారెడ్డి ఫార్మసీ కళాశాలలో డిగ్రీ ప్రదానోత్సవం




గండిపేట్, ఆగస్టు 11 (నిజం చెపుతాం): ప్రస్తుతం ఫార్మా రంగంలో వస్తున్న మార్పులు, అవకాశాలు విద్యార్థులు వాటిని అందిపుచ్చుకోవడానికి నైపుణ్యాలను పెంచుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, ప్రొఫెసర్ కులకర్ణి శశికాంత్ అన్నారు. మెహిదీపట్నం జి. పుల్లారెడ్డి ఫార్మసీ కళాశాలలో బి ఫార్మసీ, ఎం ఫార్మసీ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. మాధవరెడ్డి ఆధ్వర్యంలో డిగ్రీ ప్రధానోత్సవం కొనసాగింది. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ప్రస్తుతానికి ఫార్మసీ రంగంలో ఎన్నో అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. కాలగుణమైన నైపుణ్యాలను అలవర్చుకుంటు, ఉద్యోగర్హతను పెంపొందించుకోవాలని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నైపుణ్య శిక్షణకు తీసుకుంటున్న చర్యలను కొనియాడారు. ఫార్మసీ రంగంలో నేడు ప్రపంచ దేశాలు పోటీ పడుతున్నట్లు మైలాన్ కంపెనీ క్లినికల్ రీసెర్చ్ విభాగ అధిపతి డా. అమర్ నాథ్ అగర్వాల్ చెప్పారు. అతిథులు కళాశాల వివిధ విభాగాల అధిపతులైన ప్రొఫెసర్ల తో కలసి విద్యార్థులకు డిగ్రీ సర్టిఫికెట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేట్ ప్రొఫెసర్ రాఘవేంద్ర, అసిస్టెంట్ ప్రొఫెసర్ నవీన్, విద్యార్థుల తోపాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణానికి పూర్తి సహకారం ఎమ్మెల్యే గాంధీ హామీ



శేరిలింగంపల్లి, 11 ఆగష్టు ( నిజాం చెపుతాం ) :- ఎమ్మెల్యే గాంధీని కలిసిన శేరిలింగంపల్లి జర్నలిస్టులు జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణం కోసం వినతి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని ఆదివారం శేరిలింగంపల్లి మండల జర్నలిస్టులు కలిశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ (టీ యూ డబ్ల్యు జె ) ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టు నాయకులతో కలిసి ఎమ్మెల్యే ను కలిసిన జర్నలిస్టులు తమ ఇళ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే గాంధీ సహకారంతో గతంలో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో కేటాయించిన 1 ఎకరం స్థలంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని కోరారు. టి యు డబ్ల్యు జె రాష్ట్ర నాయకులు ఫైళ్ల విఠల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తో సమావేశమై ఇళ్ల నిర్మాణం పై చర్చించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా శేరిలింగంపల్లి లో జర్నలిస్టులుగా పనిచేస్తూ సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కోసం ఎమ్మెల్యే గాంధీ సహకారంతో 2023లో 1 ఎకరం భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో గల 1 ఎకరం భూమిని శేరిలింగంపల్లి జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం నాటి రంగారెడ్డి కలెక్టర్ హరీష్ ప్రొసీడింగ్ నెంబర్ %ాజ%1/2533/2023ని 2023వ సంవత్సరం సెప్టెంబర్ 19వ తేదీన జారీ చేశారని, స్థానిక రెవెన్యూ అధికారులు సైతం సర్వే, పంచనామా నిర్వహించి స్థలాన్ని అప్పగించారని తెలిపారు. తమకు కేటాయించిన భూమిలో ఎమ్మెల్యే గాంధీ చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, భూమి కేటాయింపులో ముందుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీ ఇళ్ల నిర్మాణంలో సైతం సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు చందానగర్ కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో శేరిలింగంపల్లి టెంజు మాజీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు పి.అమృత్ గౌడ్, ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, కోశాధికారి లక్ష్మీనారాయణ, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె. కిషోర్ కుమార్,ప్రెస్ క్లబ్, టెంజు నాయకులు, జర్నలిస్టులు ఎల్లేష్, ఖదీర్, షకీల్ , కె. రాజు, రాజేష్ గౌడ్, అనిల్ కుమార్ ముదిరాజ్, క్రిష్ణా సాగర్ , శివ ముదిరాజ్, ప్రశాంత్ రెడ్డి, హేమంత్ రెడ్డి, యాదయ్య, శ్రీకాంత్,ప్రభాకర్ రెడ్డి, కృష్ణమాచారి, దేవేందర్, సురేష్, రాజు, ఆనంద్ గౌడ్, సత్యం, రామకృష్ణ, మల్లేష్, శ్రీనివాస్, రాజేష్, రాకేష్, భాస్కర్, అశోక్, కర్రబాబు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో తుమ్మలూరు గ్రామ యువకులు







మహేశ్వరం, ఆగస్టు 11 నిజం, న్యూస్ ప్రతినిధి: తుమ్మలూరు గ్రామ యువకులు, విద్యార్థులు తమవంతు బాధ్యతగా ఆదివారం రోజు స్వచ్ఛ తుమ్మలూరు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని అంగన్వాడీ-2 కేంద్రంలో పరిసరాలు శుభ్రం చేసి మొక్కలు నాటడం జరిగింది. అలాగే అంగన్ వాడీ బిల్డింగ్ కి గ్రామ యువకులు పెయింటింగ్ వేసి చూడటానికి ఆహ్లాదం కలిగించేలా పెయింటింగ్ చేయటం జరిగింది. గ్రామ యువకుడు యాదగిరి తన స్నేహితులతో కలిసి పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలుపుతూ ఈ రోజు ఈ కార్యక్రమం చెప్పటం జరిగిందనీ ఆయన అన్నారు. తుమ్మలూరు గ్రామంలో ఇకనుండి ప్రతి నెలలో ఒకసారి ఈ స్వచ్ఛ తుమ్మలూరు కార్యక్రమాన్ని యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ఆయన చెప్పారు. గ్రామంలోని బడులు, గుడులు మరియు ఇతర ప్రాంతాలలో స్వచ్ఛ తుమ్మలూరు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామంలోని ప్రజలకి పరిశుభ్రత పట్ల అహగాహనా కల్పిస్తామన్నారు. గ్రామ యువత ఇలాంటి సామజిక కార్యక్రమం చేపట్టడం పట్ల గ్రామంలోని పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకుడు యాదగిరి, గట్టగల్లశ్రీను, ప్రవీణ్, అబ్రార్, సాయిబాబా, సాయిద్, సాజీద్, నవసాయి గ్రామ యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవంతంగా తలసేమియా మెగా రక్తదాన శిబిరం




సంగారెడ్డి ఆగస్టు 11 (నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండల ఇస్నాపూర్ గ్రామంలో పరిషత్ ఉన్నత పాఠశాలలో కండర క్షిణత వ్యాధి బాధితుల సంఘం, యువచైతన్య ఇస్నాపూర్ దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు తల సేమియా వ్యాధి బాధితుల సహాయార్థం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరం నిర్వహణకు ఇస్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ గడ్డం బాలమణి శ్రీశైలం, తాజా మాజీ ఉప సర్పంచ్ శోభాకృష్ణారెడ్డి సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినట్లు టి.ఎం.డి.ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపతి రవికుమార్ పేర్కొన్నారు. ఈ శిబిరంలో 33 మంది రక్తదాతల నుంచి సేకరించిన (33 ) యూనిట్ల రక్తాన్ని రాజేంద్రనగర్ కు చెందిన తల సేమియా, సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న బ్లడ్ బ్యాంకు కు పంపించినట్లు ఆయన తెలిపారు. తల సేమియా బాధిత చిన్నారులు రక్తాన్ని నెలకు రెండుసార్లు ఎక్కించుకోవడం జరుగుతుందనీ ఆయన అన్నారు. ఈ సందర్భంగా మడపతి రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 6 మాసాలకు ఒకసారి రక్తదానం చేస్తే ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు. తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు నరకయాతన అనుభవిస్తారని వారికి తరచూ రక్తం ఎక్కించవలసి ఉంటుందని ఆయన అన్నారు. మనుషులు ఏమైనా వైకల్యంతో ఉంటే వారు ఎంత బాధపడతారో తనకు తెలుసని అందుకే తల సేమియా బాధితుల సహాయార్థం ప్రతి ఆరు మాసాలకు ఒకసారి ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అద్భుత కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, సంఘ సేవకులు, యువజన నాయకులు, యువకులు ముందుకు వచ్చి తనకు వెన్నుదన్నుగా నిలిచి తన సంకల్పానికి బలం చేకూరుస్తున్నందుకు వారందరికీ ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. అందరి సహాయ సహాకారంతో తల సేమియా బాధిత చిన్నారులకు సహాయపడే అవకాశం కలిగించినందుకు ఆయన భగవంతునికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా రక్తాన్ని దానం చేసి తల సేమియా బాధిత చిన్నారులకు జీవితాన్ని ప్రసాదిస్తున్న వారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రక్తదాతలు ఎప్పుడైనా ప్రాణాలను కాపాడిన దేవునితో సమానమని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ గడ్డం బాలమణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీశైలం, మాజీ వార్డ్ సభ్యుడు హనుమంతు, నాయకులు సునీల్ రెడ్డి, మానవ హక్కుల ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు మెట్టు శ్రీధర్, యువ చైతన్య ఇస్నాపూర్ దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు కంచిగారి మహేష్ కుమార్, కార్యదర్శి కంజర్ల జ్యోతి, సలహాదారు కంచికారి శ్రీనివాస్. సామాజిక కార్యకర్త బాపు వెంకన్న, ఊళ్ళ శేఖర్, కండర క్షిణత వ్యాధి బాధితుల సంఘం కోశాధికారి వెంకోబా, కార్యదర్శి అన్వర్ సాబ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాఎస్ ఆర్.రెసిడెన్సి ప్రారంభోత్సవం

### - పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటరావు



భద్రాచలం ఆగస్టు 11 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పట్టణంలోని అంబేద్కర్ సెంటర్,ఎన్.ఆర్.మెడికల్ షాప్ ప్రక్కన,ఆదివారం ఎస్ ఆర్ రెసిడెన్సి ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు పాల్గొని రిబ్బన్ కట్ చేశారు. అదేవిధంగా పట్టణ సీఐ సంజీవరావు,ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్, టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరావుకి ఎస్.ఆర్. రెసిడెన్సి వారు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, మానే రామకృష్ణ, సరేళ్ళ నరేష్, వెంకటరెడ్డి, సునీల్ , ఎండి.జిందా, గాడి విజయ్, మాచినేని భాను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, 11 ఆగష్టు ( నిజాం చెపుతాం ) :- ఆదివారం శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని లింగంపల్లి గోపి నగర్, బాపూనగర్ కాలనీ లో శ్రావణ మాస బోనాల పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు స్థానిక సహెూదరులు తమ్ముళ్లు అందరూ తో కలిసి అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాల సంబురాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ.. ఆ అమ్మవార్ల అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటున్నాము. ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు కర్చర్ల ఎల్లేష్ శేరిలింగంపల్లి 106 డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గోపీ నగర్ యూత్ బాపునగర్ కాలనీవాసులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం

### - లక్ష రూపాయలు అందజేసిన: ఎం.డి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ దేవేందర్ రాజు



పటాన్ చెరు ఆగస్టు 11 (నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు జి.హెచ్.ఎం.సి పరిధిలోని డిఫెన్స్ కాలనీలో శ్రీ సపరివార సమేత అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా దేవాలయాన్ని సందర్శించి, ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న పృథ్వీరాజ్ , గత వారం ఆలయ నిర్మాణం కోసం పటాన్ చెరు మాజీ సర్పంచ్,ఎం.డి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ దేవేందర్ రాజు లక్ష రూపాయల విరాళాన్ని అందించడం జరిగిందని అన్నారు. డిఫెన్స్ కాలనీలో ఉంటున్న ప్రతి ఒక్కరూ దైవ నిష్ఠతో అందరూ కలిసి పాల్గొని పండుగ వాతావరణం నెలకొల్పడం, కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి అన్ని సదుపాయాలను భక్తులకు కల్పించడం సంతోషకరమని పృథ్వీరాజ్ అన్నారు.

## ఘనంగా ముగిసిన విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

### - అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న యువత నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి



జిన్నారం ఆగస్టు 11(నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండల బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీలో రేణుక ఎల్లమ్మ ఆలయం మరియు పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో చివరి రోజున కౌన్సిలర్ గోపాలమ్మ వెంకటయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో మున్సిపల్ యువజన నాయకుడు ప్రవీణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన కౌన్సిలర్ గోపాలమ్మ వెంకటయ్య,ఆలయ నిర్వాహకులు, కాలనీ వాసులు అభినందించారు. ప్రతి ఒక్కరు దైవారాధన కలిగి ఉండాలని ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కౌన్సిలర్ గోపాలమ్మ , నాయకులు ప్రవీణ్ రెడ్డి'ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు విశ్వనాథ్, శ్రీను, స్వామి, శేఖర్, బీరప్ప, భాను, శ్రీనివాస్, వెంకటేష్, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

## అమ్మ పెద్దమ్మ తల్లి అందర్నీ చల్లంగా చూడు తల్లి...



### - టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు

సంగారెడ్డి ఆగస్టు 11 (నిజం చెపుతాం)రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తూ అందరినీ చల్లంగా చూడాలని యాప్రాల్ పెద్దమ్మ తల్లిని టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు వేడుకున్నారు. ఆదివారం మల్కాజిగిరి జిల్లా యాప్రాల్ పెద్దమ్మ తల్లి దేవస్థానం ముదిరాజ్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన బోనాల ఉత్సవాల ఆహ్వానం మేరకు ఆయన హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జితేందర్ రావును ఆ దేవస్థాన ముదిరాజ్ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పెద్దమ్మ తల్లి ముదిరాజ్ కమిటీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, చంద్రయ్య ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఆకుల నరేష్ ముదిరాజ్, కోశాధికారి సాయిబాబా ముదిరాజ్, కార్యదర్శి కొండయ్య ముదిరాజ్, సహాయ కార్యదర్శులు గోపాల్ ముదిరాజ్, ఆనంద్ ముదిరాజ్, బాబు ముదిరాజ్, తో పాటు సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో 8 గొర్రె పోటేళ్ళ మృతి



నిజం న్యూస్ గోపల్పేట మండలం తడిపర్తి గ్రామం గోపాల్పేట మండలం తడిపర్తి గ్రామంలో కుక్కలు భీభత్సం సృష్టించాయి. నక్క రాములు యాదవ్ కు చెందిన గొర్ల దొడ్డిలోకి కుక్కలు దూరి గొర్రె పొట్టేళ్లపై దాడి చేశాయి. అర్ధరాత్రి జాలిలోకి ప్రవేశించి 8 గొర్రె పొడేళ్లు కొరికి చంపేశాయి. ఇంకో పది పొట్టేళ్లను తీవ్రంగా గాయపరచడంతో కొన ఊపిరితో ఉన్నాయి. దాంతో రాములు కుటుంబం తీవ్ర శ్లోకంలో మునిగిపోయింది తమకు గొర్రె పొట్టేల పెంపకమే జీవనాధారం అని వారు చెబుతున్నారు. 1,50,000 రూపాయలు నష్టం కలిగించినట్లు బాధితులు తెలిపారు

# నేషనల్ కరాటే పోటీలకు ముఖ్య అతిథులుగా - ఉప్పల వెంకటేష్

**- నేటి సమాజంలో మానవ మృగాల నుంచి మహిళలు తమకు తాము రక్షింపబడాలి అంటే కరాటే విద్యా చాలా ముఖ్యమైన విద్య - ఉప్పల వెంకటేష్**




కల్వకుర్తి పట్టణం ఆగస్ట్ 11 ప్రతినిధి (నిజం చెపుతాం ):- కల్వకుర్తి పట్టణంలోని కిరణ్ నాయక్ ఆధ్వర్యంలో చింతల కొండారెడ్డి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన 2వ జాతీయ స్థాయి ఓపెన్ టు ఆల్ కరాటే ఛాంపియన్షిప్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ %ఊ% ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ,వారితో పాటుగా బిజెపి రాష్ట్ర నాయకులు జనార్దన్ రెడ్డి కలిసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ ,తాళ్ల సురేష్ గౌడ్,కెటిఆర్ సేవ సమితి అధ్యక్షుడు అంకు సురేందర్, బిఆర్ఎస్వి ఉపాధ్యక్షుడు నాగరాజు, భీమయ్య, అల్లుడు కృష్ణ, లక్షమయ్య, గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

# బాబోయ్ కుక్కల బారి నుండి కాపాడండి , రైతుల మొర.




కల్వకుర్తి తలకొండపల్లి మండలం ఆగస్ట్ 11 ప్రతినిధి (నిజం చెపుతాం ):తలకొండపల్లి మండలం పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో బైండ్ల నరసింహ/ చంద్రయ్య అనే రైతుకు చెందిన తన వ్యవసాయ క్షేత్రంలో మేకల దొడ్డిలో మేకలను గొర్రెలను ఉంచారు శనివారం రాత్రి కుక్కలు దొడ్డిపై దాడి చేసి నాలుగు మేకలను చంపేశాయి. తెల్లవారుజామున రైతు అక్కడికి వెళ్లగా కుక్కలు అతనిపై కూడా దాడి చేయడానికి ప్రయత్నించగా వాటి భారీ నుంచి తప్పించుకున్నాడు కుక్కల భారీ నుండి. ప్రజలను జంతువులను కాపాడాలని రైతులు దుఃఖంతో వాపోయాడు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు సంఘటన స్థలాన్ని కాంగ్రెస్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు భగవాన్ రెడ్డి మరి గ్రామస్తులు సందర్శించి రైతును ఓదార్చారు. కుక్కల భారీ నుండి రైతులను కాపాడాలని ఈ సందర్భంగా కోరారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చేయాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 ( నిజం న్యూస్) జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో శనివారం సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా ఉపాధ్యక్షు డు పంతికి చిన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షు డు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారీగా ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సరైన సమాచార హక్కు చట్టం బోర్డులు లేవని, కొన్ని కార్యాలయాల్లో పాత అధికారుల పేర్లుతో ఉన్న బోర్డ్ లు ఉంటే తొలగించి, ప్రస్తుత కొత్త అధికారుల పేర్లతో బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అందులో పౌర సమాచార అధికారుల పేర్లు, సహాయ పౌర సమాచార అధికారుల పేర్లు, అప్పిలేట్ అధికారుల పేర్లు వారి మొబైల్ నెంబర్లతో సహా రాయాలని రాష్ట్రంలోని చాలా ప్రభుత్వ కార్యాలయాల్లో సరైన ఆర్టిఐ -2005 చట్టం బోర్డులు లేక ప్రజలు ఇబ్బందులు పడి సమాచారం ఎవరిని అడగాలో తెలియని పరిస్థితిలో ఉన్నారనీ, అందుకు అన్ని ప్రభుత్వ శాఖలలో సెక్షన్ 5(2),5(3) ప్రకారం సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలి అని అన్నారు. అలాగే ప్రభుత్వం వెంటనే ఆర్ టి ఐ కమిషన్ నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జ్ ఎడ్ల కురుమయ్య, మక్తల్ అసెంబ్లీ అధ్యక్షు డు మ్యాతారి గోపాల్, కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి జిందప్ప, గణేష్, మండల నాయకు డు సందకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటలలో దొంగతనం కేసును చేదించిన పోలీసులు









నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (నిజం న్యూస్) నారాయణపేట పోలీస్ స్టేషన్లో శనివారం సాయంత్రం మూడు దొంగతనలకు సంబంధించి డిఎస్పి ఎన్ లింగయ్య పత్రిక సమావేశం ఏర్పాటు చేసి నిందితుల వివరాలు వెల్లడించారు. జిల్లా కేంద్రం శాసనపల్లి రోడ్డు లోని భారత్ గ్యాస్ ఏజెన్సీలో ఈనెల 8న రాత్రి సమయలో దొంగతనం జరిగింది. సింగర్ బేస్ కు చెందిన పాలది సతీష్ కుమార్ తన యొక్క భారత్ గ్యాస్ ఏజెన్సీ గోడం లో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగలకొట్టి 25 గ్యాస్ సిలిండర్ లను దొంగాలించినారు అని ఇట్టి విషయం పై నారాయణపేట పట్టణ పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసినారు. ఇట్టి కేసు ను పట్టణ పోలీసులు ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 24 గంటలలో దొంగతనం కేసును చెందిచినారు. కేసు వివరలోకి వెళ్ళగా జిల్లా కేంద్రం లోని గాంది నగర్ కుచెందిన నిందితుడు నగిరి ఆనంద్ కొంత కాలంగా ఆట్టి భారత్ గ్యాస్ ఏజెన్సీ లో డెలివరీ బాయ్ గా పని చేస్తుండేవాడని, నిందితుడు ఇటీవల మానివేసినాడన్నారు . నిందితుడు త్రాగుడుకి బానిసై మరియు అప్పులు ఎక్కువై ఎలాగైనా డబ్బులు సంపాదించలనే ఉద్దేశ్యం తో అందుకు గాను గ్యాస్ సిలిండర్లను దొంగాలించాలనే ఉద్దేశ్యంతోఇంతకు ముందు తనకు పరిచయం వున్న, తన ఆటోలో నిటి సరపరా చేసే నర్సిములు అనే వ్యక్తి సహాయంతో ముందస్తు పథకం ప్రకారము రాత్రి సమయంలో నర్సిములు తో కలిసి శాసన పల్లి రోడ్ లో గల భారత్ గ్యాస్ గ్యాస్ గోదం వద్దకు వెళ్లి దాని లోపల తాళం పగలగొట్టి ఇద్దరు కలిసి నరసింహ ఆటోలో 25 సిలిండర్ లను తిసుకోచి ఇంట్లో దాచి పెట్టినారు. శనివారం ఆట్టి గ్యాస్ సిలిండర్లను అమ్మడనికై వెల్తుంటే నారాయణపేట పట్టణ పోలీస్ వారు ఆట్టి ఇద్దరు వ్యక్తులను పట్టుకొని ఆటో ను మరియు దొంగలించిన 25 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. వాటి మొత్తం విలువ అందాజ రూపాయలు 87,500/-ఉంటుందని డిఎస్పి తెలిపారు.

### కంచు విగ్రహం తో మోసం చేసిన నిందితుడు....

నెల రోజుల క్రితం పళ్ళ కు చెందిన అనిమొల్ల శివరాజ్ యొక్క తండ్రి కొంత కాలం క్రితం మరణించినాడు. అతని తల్లి యొక్క ఆరోగ్యం కూడా గత కొంత కాలంగా బాగోలేదు. దాంతో తెలిసిన్న వాళ్ళు ఇంట్లో బాగు చేయించుకోవాలి అని చెప్పగా, తెలిసిన్న వారి ద్వారాగా బారంకుంటకు చెందిన గజ్జేలి నరేష్ ఏ రిశాంత్ ను సంప్రదిచంగా అతను మీ ఇంట్లో పూజలు చేస్తా మరియు మీ ఇంట్లో ఉన్న చెడును బయటకు తీస్తా అని చెపి వారి ఇంట్లో ఒక ములకు గుంత తవ్వించి అందులో పసుపు,కుంకుమ్మ, కోబరికాయ లు వేసి పూజలు చేస్తునట్లు నటించి, వారికి తెలియకుండా ఆ గుంత లో ఒక కంచు శివుని విగ్రహం పెట్టి, అది అప్పుడే అందులో త్రవ్వుతూ ఉంటె దొరికినట్లు నమ్మించి దాని ద్వారాగా ఇంట్లో ఉన్న అరిష్టం పోయి మీ బాధలు అన్ని ఇప్పటినుంది తొలగిపోతాయని నమ్మ బలికినాడు. శివుని విగ్రహం తో పాటు మరొక వస్తువును తీసుకెళ్ళి సరఫ్ బజార్ లో తనతో పాటు తీసుకెళ్ళినా వేరే వస్తువును కరిగించి దాని ద్వారా వచ్చిన ఇత్తడి బిస్కేటు ను పిర్యాదు కు ఇచ్చి ఇంట్లో పెట్టుకోమని చెప్పి పిర్యాది వద్దనుండి బలవంతంగా నలబై వేల రూపాయలు (40,000)తీసుకొన్నాడు దాని తరవాత పిర్యాది ఇట్టి విషయములో మోసపోయనని గ్రహించి ఈనెల 9న నారాయణపేట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా ఈ రోజు నిందితున్ని సత్యనారాయణ చౌరస్తా లో పట్టుకొని అతని వద్ద నుండి అతను మోసం చేయుటకు ఉపయోగించిన కంచు శివుని విగ్రహాన్ని స్వాదినం చేసుకున్నమన్నారు.

### బంగారం దొంగతనం....

ఈనెల 7న భైరంకొండ గ్రామం చాపాలి విజయలక్ష్మి ఇంట్లో గుర్తుతేలియని వ్యక్తులు దొంగతనం జరిగింది అని ఇట్టి విషయం పై నారాయణపేట పట్టణ పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసినారు , ఇట్టి కేసు ను నారాయణపేట పట్టణ పోలీసులు 48 గంటలలో చెందిచినారు. నిందితుడు జాజాపూర్ గ్రామం కు చెందిన మన్నే వెంకటేష్ త్రాగుడుకి బానిసై ఎలాగైనా డబ్బులు సంపాదించలనే ఉద్దేశ్యంతో, అందుకు గాను దొంగతనం చెయ్యాలనే ఉదేశ్యంతో భైరంకొండ గ్రామ చివరి లో గల ఫిర్యాదు దారుడు తెరిచి ఉంచిన ఇంట్లో అలమారులో ఉన్న బంగారు చైన్ మరియు పుస్తెల తాడు ను దొంగలించి, చైన్ ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తికి అమ్మి, మిగతా దొంగలించిన పుస్తెల తాడును శనివారం అమ్మడనికై నారాయణపేట కు రాగా పోలీసులు నిందుతుని పట్టుకొని పుస్తెల తాడును స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి మొత్తం విలువ అందాజ 70,000/-ఉంటుందని డిఎస్పి తెలిపారు. పై మూడు కేసులలో నిందితులను మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి ఎన్ లింగయ్య తెలిపారు. అట్టి కేసులను చేదించిన పోలీసులను ఎస్సై వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ నారాయణ, కానిస్టేబుల్స్ రాము, ఆంజనేయులు, లింగమూర్తి, యాదయ్య, మల్లేష్, రాజు లను డి.ఎస్.పి అభినందించి రివార్డ్ ఇవ్వడం జరిగింది.

# జీవీఆర్ కరాటే విద్యార్థులకు బంగారు పథకాల పంట

**- ఈ రోజుల్లో విద్యార్ధినిల ఆత్మ రక్షణకు కరాటే తప్పని సరి**

**- డీజీపీ డాక్టర్ సౌమ్య మిశ్రా నేషనల్ కరాటే ఛాంపియన్ విజేతలకు అభినందనలు..**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 11( నిజం న్యూస్)ఆత్మరక్షణ కోసం మహిళలు కరాటే విద్యను నేర్చుకోవడం ఈ రోజుల్లో తప్పని సరని డీజీపీ డాక్టర్ సౌమ్య మిశ్రా పేర్కొన్నారు. ఈ మేరకు జీవిఆర్ కరాటే అకాడమీలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ నెల 4వ తేదీన బెంగళూరులో జరిగిన 11వ షోటోఖాన్ జాతీయ కరాటే పోటీలలో బంగారు,రజత పథకాలతో పాటు చాంపియన్ సిప్ కప్ ను గెలిచి తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింప జేసిన జీవిఆర్ కరాటే విద్యార్థులను సౌమ్య మిశ్రా ప్రత్యేకంగా అభినందించారు. 19 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనగా వారిలో 12 మంది బాలికలు,7 మంది బాలురు ఉన్నారు. ఇందులో బ్లాక్ బెల్ట్ అండర్ 19 సీనియర్ బాలికల విభాగంలో అమృతరెడ్డి కటా విభాగంలో బంగారు పతకం,కుమితి భాగంలో బంగారు పతకం,అండర్ 18 బాలికల 60 కేజీల విభాగంలో యోగిని కటా బంగారు పతకం, కుమితి విభాగంలో బంగారు పతకం,50 కేజీల కటా విభాగంలో షైనీ బంగారు పతకం, కుమితి విభాగంలో బంగారు పతకం,అండర్ 16 బాలికల 60 కేజీల విభాగంలో గణ సంతోషినిరెడ్డి కటా విభాగంలో బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం,55 కేజీల విభాగంలో నిధివర్మ కటా విభాగంలో బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం,12 సంవత్సరాల 60 కేజీల విభాగంలో అనగా కటా విభాగంలో బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం, బ్రౌన్ బెల్ట్ 70o కేజీల విభాగంలో గౌతమి కటా విభాగంలో బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం,50 కేజీల విభాగంలో విశ్వజ్ఞ కటా విభాగంలో రజిత పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం,-40 కేజీల విభాగంలో లోక్యశ్రీ కటా విభాగంలో బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం,కలర్ బెల్ట్ అండర్ 14 బాలికల 45 కేజీల విభాగంలో యశస్వి కటా విభాగంలో బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం,40 కేజీల విభాగంలో దుహిత కటా విభాగంలో బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం,30 కేజీల విభాగంలో మిధున సాయి కటా విభాగంలో బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం, బాలుర అండర్ 14 ఇయర్స్ బ్లాక్ బెల్ట్ విభాగంలో -50 కేజీల విభాగంలో అవిఘ్న వెంకటరెడ్డి కటా విభాగంలో బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం, కలర్ బెల్ట్ అండర్ 14 బాలుర 55 కేజీల విభాగంలో ఓమర్ కటా బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం,అండర్ 45 కేజీల విభాగంలో సహర్ష కంచర్ల కటా బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం, అండర్ 40 కేజీల విభాగంలో లక్ష్మీ నరసింహ కటా విభాగంలో రజిత పతకం, కుమితి విభాగంలో రజిత పతకం,-35 కేజీల విభాగంలో భార్గవసాయి కటా విభాగంలో బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం, -30 కేజీల కటా విభాగంలో పృథ్వీరాజ్ బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం,అండర్ 8 సంవత్సరాల విభాగంలో లక్షిత్ కుమితి విభాగంలో బంగారు పతకం,కటా విభాగంలో 17 బంగారు పథకాలు 2 రజిత పథకాలు, కుమితి విభాగంలో 18 బంగారు పతకాలు 1 రజిత పథకం, మొత్తం 34 బంగారు పతకాలు మూడు రజిత పథకాలు సాధించి చాంపియన్ షిప్ కప్ ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జివిఆర్ కరాటే అకాడమీలో డిజిపి. డైరెక్టర్ జనరల్ జైలు శాఖ డాక్టర్ సౌమ్య మిష ఐపిఎస్ గెలుపొందిన విద్యార్థులకు పథకాలను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపిఎస్ మాట్లాడుతూ నేటి రోజులలో బాలికలకు ఆత్మ రక్షణ విద్య ఎంతో అవసరమని ఈ మధ్య కాలంలో మహిళలు బాలికలపై జరుగుతున్న సంఘటనలు దేశంలో ఇక రాకూడదని అన్నారు. మహిళలు బాలికలు ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవడం ఎంతో మంచిదని చెప్పారు. చిన్నారులు బాల్యం నుండే అన్ని రంగాల్లో ప్రావీణ్యం పొందాలన్నారు. చదువుతోపాటు ఆటపాటలు కూడా అవసరమన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రోత్సహించబడినప్పుడే వారి లోపల ఉన్న ప్రతిభ వెలికి తీసినవాళ్ళమౌతామన్నారు,దీనికి ప్రధాన పాత్ర వహించవలసింది తల్లిదండ్రులు మాత్రమే అని అన్నారు. జివిఆర్ కరాటే అకాడమీ ద్వారా ఎంతో మంది నైపుణ్యం కలిగిన విద్యార్థులను సమాజానికి అందించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్.గోపాల్ రెడ్డి, నర్సింగ్ రావు, కరీం, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు సందర్శించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి




సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి ఆగస్టు 11(నిజం చెపుతాం )విద్య మీద ప్రత్యక చొరవలో భాగంగా శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి మొదటి దశలో భాగంగా పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల విద్యార్థుల మెరుగైన శిక్షణ అందించాలని హైదరాబాద్ కి చెందిన బెస్ట్ చైల్డ్ స్వచ్ఛంద సంస్థ తో కలిసి 3 పాఠశాలల విద్యార్థులకు కంప్యూటర్ లు అందించి వారికీ ప్రత్యక శిక్షణ ఇచ్చేందుకు ఒప్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా బెస్ట్ చైల్డ్ నిర్వాహకులతో కలిసి 3 పాఠశాలలను పరిశీలించారు..అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ నా 5 ఏళ్ళ పాలనా ముగిసే సరికి నియోజకవర్గం లోని ప్రభుత్వ విద్యాను రాష్ట్ర స్థాయి లో మొదటి వరసలో ఉండేలా చూస్తున్నాని. అదే నా లక్ష్యం అని అన్నారు... బెస్ట్ చైల్డ్ సంస్థ తో ఈ ప్రక్రియ ప్రారంభం అయిందని మరిన్ని స్వచ్ఛందా సంస్థలతో కలిసి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేలా ప్రయత్నిస్తానని తెలియచేసారు కార్యక్రమం లో శాసనసభ్యులతో పాటు బెస్ట్ చైల్డ్ సంస్థ నిర్వాహకులు,పాఠశాల ఉపాధ్యాయులు, ముదిరాజ్ శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు

# బ్రాహ్మణపల్లి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 11, (నిజం చెపుతాం):-నిజామాబాద్ రూలర్ జక్రంపల్లి మండల్ బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన 9 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో గౌరవనీయులైన రూలర్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి చేతుల మీదుగా ఆదివారం చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# భార్య కళ్ల ముందే భర్త ఆత్మహత్య



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 11, (నిజం చెపుతాం):-నిజామాబాద్ జిల్లా సిరిపూర్ కు చెందిన తెండుసాగర్ ఇంట్లో ఆర్థిక పరిస్థితి బాగ లేక వాటర్ ప్లాంట్లో కూలీలుగా సాగర్ తన భార్య చందన పనిచేస్తున్నారు. వచ్చే డబ్బులు సరిపోకపోవడంతో ఇద్దరు గొడవ పడేవారు. ఈ మధ్య వారికి గొడవ జరగడంతో చందన డ్యూటీకి నడుచుకుంటూ న్యాల్కల్ కెనాల్ వరకు వెళ్లగా.. భర్త బైక్పై కెనాల్ వరకు వచ్చి తన భార్య కళ్ళ ముందే కెనాల్లో దూకాడు. కెనాల్లో వెతకగా శవమై దొరికాడు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# నాచారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11,( నిజం న్యూస్)భవాని నగర్ లో 10 లక్షల రూపాయలతో కొత్త సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులు వి ఎస్ టి కాలనీలో 10 లక్షల రూపాయలతో కొత్త సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేకర్ లచే శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల వరుస దాడులు



రామగుండం ఆగస్టు 11, నిజం న్యూస్.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ కేంద్రంలోనీ ఒక ఇంట్లో రహస్యంగా పేకాట ఆడుతున్న 7 మందిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు. 19,500/- (పంతొమ్మిది వేల ఐదు వందలు) రూపాయల నగదు, 6 సెల్ ఫోన్లు స్వాధీనం.రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పోలీస్ స్టేషన్ పరిధి అశోక్ నగర్ లోని ఒక ఇంట్లో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ మరియు సిబ్బందితో కలిసి పేకాట స్థావరం పైన రైడ్ చేసి 7గురు వ్యక్తులు, మరియు 19500/- రూపాయల నగదు, ఆరు మొబైల్ ఫోన్లు, పేక ముక్కలు పట్టుకోవడం జరిగింది.

**నిందితుల వివరాలు...**

1) తడక రవి తండ్రి పేరు,మల్లయ్య, వయస్సు: 58 సంవత్సరాలు, కులం : పద్మశాలి, ఓ సీ సీ: వ్యాపారం, బెల్లంపల్లికి చెందిన ఆర్/ఓ అశోక్ నగర్ 2) పిల్లి రాజు, తండ్రి పేరు,కొమురయ్య, వయస్సు: 45 సంవత్సరాలు, కులం: యాదవ్, ఓ సీ సీ: కూలీ, బెల్లంపల్లి ఆర్/ఓ బజార్ ఏరియా 3) యం డీ. యాకూబ్, తండ్రి పేరు రజాక్, వయస్సు: 53 సంవత్సరాలు, కులం:ముస్లిం, ఓ సీ సీ: చికెన్ షాప్, బెల్లంపల్లికి చెందిన ఆర్/ఓ హనాన్‌బస్తీ 4)పిట్టల సంపత్, తండ్రి పేరు రాజయ్య, వయస్సు : 58 సంవత్సరాలు, కులం: ముధిరాజ్, ఓ సీ సీ: ఆర్ టీ ఆర్ డి సింగరేణి ఉద్యోగి, బెల్లంపల్లికి చెందిన ఆర్/ఓ హనుమాన్ బస్తీ 5) నార్ల శ్రీనివాస్, తండ్రి పేరు మల్లయ్య, వయస్సు : 39 సంవత్సరాలు, కులం : ప్రేక, ఓ సీ సీ: ప్రైవేట్ ఉద్యోగి, బెల్లంపల్లికి చెందిన ఆర్/ఓ హనుమాన్ బస్తీ 6)పసుల వెంకటస్వామి, తండ్రి పేరు ఐలయ్య, వయస్సు: 45 సంవత్సరాలు, కులం: మన్నెపు, ఓ సీ సీ: ప్రైవేట్ ఉద్యోగం, బెల్లంపల్లికి చెందిన ఆర్/ఓ రడగంబాల బస్తీ. 7)మంద కృష్ణ, తండ్రి పేరు రాములు, వయస్సు: 39 సం.లు కులం: మునూరు కాపు, ఓ సీ సీ: కిరణాల దుకాణం, ఆర్/ఓ డబ్బు సాట్ లైన్, బెల్లంపల్లి. పట్టుబడిన వ్యక్తులను స్వాధీనం చేసుకున్న నగదు, మరియు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం బెల్లంపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌లో అప్పగించడం జరిగింది.

# ప్రభుత్వం నిషేధించిన పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుకున్న కోటపల్లి పోలీసులు



రామగుండం ఆగస్టు 11, నిజం న్యూస్. పరారిలో మరో నలుగురు, 1,34,750 నగదు, 03 సెల్ ఫోన్ లు స్వాధీనం ఈరోజు కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పారుపల్లి గ్రామ శివారు అటవీ ప్రాంతం లో ప్రభుత్వం నిషేధించిన పేకాట (మూడు ముక్కలు) ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు కోటపల్లి ఎస్సై రాజేందర్ తన సిబ్బందితో వెళ్లి దాడి చేయగా నలుగురు వ్యక్తులు పట్టుబడినారు,మరో నలుగురు పారిపోవడం జరిగింది. పట్టుబడిన వారి నుండి (03) సెల్ ఫోన్స్ , 1,34,750/- రూపాయలు , 52 పేక ముక్కలు సీజ్ చేసి స్వాధీనం చేసుకొని వారిని పోలీస్ స్టేషన్కు తీసుకుని వచ్చి వారి పై కేసు నమోదు చేయడం జరిగింది.

**పట్టుబడిన వ్యక్తులు వివరాలు వరుసగా..**

1.అన్నాల తిరుపతి, తండ్రి పేరు లచ్చయ్య, 48ఇయర్స్, నాగపూరి, చెన్నూర్.(ఆర్గనైజర్)2.వేమూనిటీ నారాయణ రెడ్డి, తండ్రి పేరు రాం రెడ్డి. 50ఇయర్స్, దుగ్నేపల్లి, చెన్నూర్,3.మద్దెల ప్రశాంత్, తండ్రి పేరు రాజేష్. 27ఇయర్స్, చెన్నూర్ 4.బి. సత్యనారాయణ, తండ్రి పేరు చంటి. 42ఇయర్స్, నాగపూరి చెన్నూర్. పరారిలో ఉన్నవారి వివరాలు5.అంబటి శంకర్, తండ్రి పేరు రాజన్న.50ఇయర్స్, బెస్తవాడ, చెన్నూర్. 6.రమేష్ రెడ్డి 45ఇయర్స్ చెన్నూర్ 7.సమ్మయ్య, 45ఇయర్స్. 8.దొంగ్రీ బాపు , 50ఇయర్స్ ,గంగారాం, చెన్నూరు.ఈ సందర్భంగా కోటపల్లి ఎస్సై మాట్లాడుతూ... మండలంలోని ప్రతి గ్రామంలో ఎవరు చట్ట వ్యతిరేక మైన చర్యలకు పాల్పడితే పక్క సమాచారం ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం నిషేధించిన పేకాట ఆడితే చట్టపరంగా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు.ఈ యొక్క దాడిలో కోటపల్లి ఎస్సై రాజేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు రాజ్యాంగం పై సెమినార్ ను జయప్రదం చేయండి



**- ప్రధాన వక్తగా హాజరుకానున్న కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు.**

**- దుడ్డేల రామ్మూర్తి, కె.వి.పి.ఎస్ జిల్లా కార్యదర్శి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11,( నిజం న్యూస్)దళితులు సమైక్యంగా ఉండి ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు సాధించుకోవడం ద్వారానే సామాజిక న్యాయానికి పరిపుష్టత వస్తుందని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి అన్నారు. ఆదివారం మహబూబాబాద్ గుండ్లకుంట లో నిర్వహించిన కెవిపిఎస్ పట్టణస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చీపిరి యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 77 ఏళ్ల స్వాతంత్రాన్ని పురస్కరించుకొని రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై మహబూబాబాద్ పెరుమాండ్ల జగన్నాథం భవన్ లో జిల్లా స్థాయి సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్ లు ప్రధాన వక్తలుగా ప్రసంగిస్తారని చెప్పారు. రాజ్యాంగం దేశ ప్రజలందరి మార్గదర్శిగా ఉందని, దానిని రద్దు చేయటానికి సర్వత్ర సంఘ పరివార్ శక్తులు కుట్రలు చేస్తున్నాయన్నారు. ఇప్పటికే 106సార్లు రాజ్యాంగాన్ని సవరణ చేసి దాని మౌలిక పునాదులను దెబ్బతీశారని చెప్పారు ప్రజాస్వామ్యం ఫెడరలిజం లౌకికతత్వం సామాజిక న్యాయం వంటి కీలక అంశాలను బలహీనపరుస్తున్నారని విమర్శించారు ఆగస్టు 12న ఉదయం 11గంటలకు మహబూబాబాద్ పెరుమాండ్ల జగన్నాథం భవన్ లో జరగనున్న సెమినార్ కు విద్యావంతులు యువకులు, మహిళలు సామాజిక సంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు, ఈ సమావేశంలో కెవిపిఎస్ పట్టణ నాయకులు మందుల మహేందర్ మచ్చ వెంకన్న సూర్ణపు ముత్తయ్య పాక నాగార్జున, పూల సతీష్, పూల ఉపేందర్ కూరనెల్లి సురేష్, తోకల శేఖర్, పత్తి వెంకన్న కుర్ర రవి మీసాల రాంబాబు ,అంబరిష తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సాగిన పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

**- స్నేహపూర్వమైన ఆటలో గెలుపోటములతో పని లేదు. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.**

**- జిల్లా పోలీస్ టీం వర్సెస్ ప్రెస్ టీం ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది. ఎస్పీ డిఎస్పి సిఐలు 16 సంవత్సరాల యువకులుగా మారి పాత్రికేయులతో కలిసి ఉత్సాహ భరిత వాతావరణంలో డాన్స్ లు చేశారు.**

**- పట్టణంలో పోలీస్లు పాత్రికేయుల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ద్వారా జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు పోలీసులు ప్రజలకు సన్నిహితులేని సందేశాన్ని పంపినట్లు అయ్యింది.**

**- పోలీస్ ఉన్నతాధికారులు, పోలీసులు, పాత్రికేయులు క్రికెట్ మ్యాచ్ అత్యంత ఉత్సాహపరితంగా సాగింది. బిపోలీసు వర్సెస్ మధ్య జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు.**

**- టాస్ గెలిచిన ప్రింట్ మీడియా మొదట బ్యాటింగ్ చేపట్టారు. బిచివరకు పోలీస్ వర్సెస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో ఎస్పీ జట్టు గెలుపొందింది.**

**- ప్రజలను సన్మార్గంలో నడిపించడంలో పోలీస్ మీడియా కీలకపాత్ర పోషిస్తారని జిల్లా ఎస్పీ అన్నారు.**

**- జిల్లా ఎస్పీ క్రికెట్ ఆట అనంతరం ప్రతి పాత్రికేయులతో కలిసి ఫోటోలు దిగి అందరిని ఉత్సాహపరిచాడు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11,( నిజం న్యూస్) జిల్లా కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ స్టేడియం మైదానంలో పోలీస్ వర్సెస్ ప్రెస్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను ఆదివారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్. ప్రారంభించారు.టాస్ గెలిచిన ప్రింట్ మీడియా జట్టు మొదటగా బ్యాటింగ్ చేపట్టారు.మొదట బ్యాటింగ్ చేసిన ప్రెస్ జట్టు నిర్ణీత 12 ఓవర్లకు 10 వికెట్స్ కోల్పోయి 49 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన పోలీస్ జట్టు నిర్ణీత 8 ఓవర్లలో 1 వికెట్స్ ను కోల్పోయి 50 పరుగులు చేయడం తో పోలీస్ జట్టు విజయం సాధించింది.అనంతరం ఎలక్ట్రానిక్ మీడియా తో పోలీస్ జట్టు ఆడటం జరిగింది.ఎలక్ట్రానిక్ మీడియా జట్టు మొదటగా బ్యాటింగ్ చేపట్టారు.మొదట బ్యాటింగ్ చేసిన ఎలక్ట్రానిక్ మీడియా జట్టు నిర్ణీత 12 ఓవర్లకు 10 వికెట్స్ కోల్పోయి 62 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన పోలీస్ జట్టు నిర్ణీత 11 ఓవర్లలో 6 వికెట్స్ ను కోల్పోయి 63 పరుగులు చేయడం తో పోలీస్ జట్టు విజయం సాధించింది. చివరిగా ప్రింట్ మీడియా సంయుక్తం గా కలిసి మ్యాచ్ ఆడటం జరిగింది.మొదట పోలీస్ జట్టు బాటింగ్ ఎంచుకొని 12 ఓవర్లకు 78 పరుగులు తీయడం జరిగింది. అనంతరం మీడియా జట్టు 40 పరుగులకు అల్ అవుట్ అయ్యారు.ప్రజలను సన్మార్గంలో నడిపించడంలో పోలీస్, మీడియా చాలా కీలక పాత్ర పోషిస్తారని ఎస్పీఅన్నారు.స్నేహపూర్వమైన ఆటలో గెలుపోటములు ముఖ్యం కాదు





అని ఎస్పీ అన్నారు.ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ కండెక్ట్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపు తో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, డిఎస్పీ శ్రీనివాస్,లు,ఆర్.ఐలు,సి.ఐలు,ఎస్.ఐ లు పాత్రికేయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న మారణ హెూమానికి నిరసనగా స్థానిక కొత్తగూడ మండలం లో ర్యాలీ

**- బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి మురళి**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు11(నిజం న్యూస్)బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న మారణ హెూమానికి నిరసనగా స్థానిక కొత్తగూడ మండల కేంద్రంలో హిందువులంతా ఐక్యంగా ర్యాలి నిర్వహించారు ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి మురళి మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువుల ఇళ్లలోకి చొరబడి వారి యొక్క మాన, ప్రాణాలను దోచుకుంటూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఈ విషయంలో ఐక్యరాజ్య సమితి వెంటనే స్పందించి పరిస్థితి ని చక్కదిద్దాలని దీనికి భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు చొరవ చూపాలని అన్నారుఈ సందర్భంగా బంగ్లాదేశ్ లో మరణించిన హిందువులందరికి క్రొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారుఈ కార్యక్రమంలో చవ్వ రామచందర్, కుసుమ రాజన్ బాబు, దేవులపల్లి రాజు, వాసు, మల్లయ్య, కల్లూరి



కృష్ణ, గంగాపురం భిక్షపతి, తోటకూర మదు, బోనాల ప్రవీణ్, రూప్లా, హరిలాల్, కొట్టే శ్రీనివాస్, సాంబరాజు, పినింటి రవీందర్, మెరుగు నాగరాజు, పాకల మునిందర్, సమ్మయ్య, లక్ష్మణ్, ఆంధ్రా ప్రసాద్, వజ్జా రవి తదితరులు పాల్గొన్నారు

# హెూటల్ యజమానులు నిబంధనలు పాటించాలి

**- సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.**

**- ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం**

**- ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్.**



ఏటూరు నాగారం ఆగస్టు11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లాబ్యూరో:మండలంలోని హెూటల్ .రెస్టారెంట్ల యజమానులు కచ్చితంగా ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా సూచించిన నిబంధనలు పాటించాలని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఏటూరు నాగారం .ఎస్సై తాజుద్దీన్. అన్నారు. మండల కేంద్రంలోని రామాలయం ఆవరణలో ఆదివారం హెూటల్ యజమాన్యులతో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. వ్యాపారస్తులు తమ వ్యాపార సముదాయాల ముందు ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులకు సమానమని అన్నారు.దొంగతనాలు జరిగినప్పుడు. నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని సిసి కెమెరాల మూడవ నిఘానేత్రం ప్రాముఖ్యత ను వ్యాపారులకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూటలలో వంటనూనె రీసైక్లింగ్ చేస్తున్నారని. వంట మాస్టర్లు కూడా సరైన శుభ్రత పాటించకపోవడాన్ని గమనించామ%శీ%. నిషేధిత రంగులు అధిక మోతాదులో మసాలా వాడకాన్ని ఆహార తయారీ ఉత్పత్తి విక్రయదారులు. చట్టానికి లోబడి వ్యాపారాలు చేయాల్సి ఉంటుందన్నారు. చాలామంది వ్యాపారులు నిబంధనలు పాటించడం లేదు. ప్రజల ఆరోగ్యానికి ముప్పు తెచ్చేలా వ్యవహరిస్తున్నారు. ఆహార భద్రత అమల్లో భాగంగా ఉత్పత్తిదారులు లైసెన్సు రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలన్నారు. ఎప్పుడైనా నాణ్యత లేని ఆహారం అందిస్తే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు.చాలా రోజులు నిల్వ ఉంచిన. కుళ్ళిపోయిన .చికెన్ .రొయ్యలు చేపలు. లాభ ప్రేక్షతో నిల్వ మాంసాన్నివిక్రయించరాదన్నారు.తీసుకున్న డబ్బుకు నాణ్యమైన మాంసాహార భోజనం సరఫరా చేయకుండా కక్కుర్తి పడి. నిలువ ఉంచిన కుళ్ళిన మాంసాహార పదార్థాలను విక్రయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.అవి నాణ్యత లేకపోవడంతో సరిగ్గా జీర్ణం కావడం లేదు కల్తీ నూనెలు ఆహార పదార్థాలు వాడడమే దానికి కారణమని తెలుస్తుంది. నిలువ మాంసంతో ఆహార పదార్థాల తయారీ దుర్వాసన రాకుండా జాగ్రత్తలు పడుతూ. డి ఫ్రీజర్ లో రోజుల తరబడి మాంసం. కల్తీ నూనె మసాలా దినుసులు వాడకం. అలా ప్రమాదకరమని అన్నారు. కనీస నిబంధనలు పాటించని యజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు హెూటల్ యజమాన్యులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ యువజన నాయకుడుగా ఎన్నుకోవాల్సిందిగా గార్ల మండల ప్రజలకు విజ్ఞప్తి

గార్ల, ఆగస్టు 11, నిజం న్యూస్:- గార్ల మండల ప్రజలకి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులలకు, కాంగ్రెస్ పార్టీ అభిమానులకు, గార్ల మండల పాత తరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంధనాల లక్ష్మీనారాయణ ఆశీస్సులతో వారి మనవడిగా పదేళ్లపాటు, కాంగ్రెస్ పార్టీ అందనాల రాజీవ్ నాయుడు, యువజన నాయకునిగా విద్యార్థులకు మరియు యువతకు త్వరలో జరగనున్న యువజన కాంగ్రెస్ ఎన్నికలలో అభ్యర్థి మెంబర్ ఐడి, టి యల్ 90701383301,మీ అందరి మరియు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మరియు పోరిక బలరాం నాయక్ మహబూబాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు, జన్నా రెడ్డి భరత్ చంద్రారెడ్డి మరియు గార్ల మండల పాలకవర్గం ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ గార్ల మండల యూత్ అధ్యక్షులు గా పోటీ చేస్తున్నాను. మీ అందరి ఆశీస్సులు నాపై ఉంటాయని ఆశిస్తున్నాను. నా మొబైల్ నెంబర్ 9703046490. మరియు ఈ ఎన్నికలలో నా అభ్యర్థిత్వాన్ని బలపరచవలసిందిగా కోరుతున్నాను.



# నిబంధనల పేరుతో తెల్ల రేషన్ కార్డులను కుదించే కుట్ర

**- శ్రీమతి గుండెబోయిన నాగమణి, జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11,( నిజం న్యూస్)కొత్తగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వబోయేతెల్ల రేషన్ కార్డులపై కఠినమైన నిబంధనలు పెట్టె ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది.నిన్న క్యాబినెట్ సబ్ కమిటీలో చర్చించిన నిబంధనలు పరిశీలిస్తే.3.5 ఎకరాల మాగాణి భూమి ఉంటే తెల్ల రేషన్ కార్డు కు అనర్హులు అలాగే సం,,కి 1.50 లక్షల ఆదాయం పోందే కుటుంబాలు తెల్ల రేషన్ కార్డు కు అనర్హులు.కాంగ్రెస్ పార్టీ తెల్ల రేషన్ కార్డుల మంజూరుకు పెట్టబోయే నిబంధనల వల్లన తెలంగాణ రాష్ట్ర పేదలకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉంది.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 90 లక్షల రేషన్ కార్డులను 30,లేదా 40 లక్షలకు కుదిచే కుట్రను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది.ఎందుకు అంటే రేపు భవిష్యత్తులో తెల్ల రేషన్ కార్డు పేరుతో కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే సంక్షేమ పథకాలకు కోత పేట్టవచ్చు అనే కుటిలమైన కుట్ర, అందులో భాగమే తెల్ల రేషన్ కార్డులను కఠినమైన నిబంధనలతో కుదించే ప్రయత్నం చేస్తుంది.మీరు పేదలకు మేలు ఎలాగో చేయరు.కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు చేందవద్దా? తెల్ల రేషన్ కార్డులను నిబంధనల పేరుతో కుదించటం వల్లన కేంద్ర ప్రభుత్వం పేదలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అయినా ఉచిత బియ్యం హెల్త్ ఇన్సూరెన్స్ కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ గ్యాస్ ప్రధాన మంత్రి ఆవాస యోజన,మొదలగు అనేక సంక్షేమ పథకాలు, తెలంగాణ రాష్ట్ర పేద ప్రజలకు చెందకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డు పడుతు పేదలకు అన్యాయం చేసే కుట్ర చేస్తుంది .ఎందుకు అంటే తెల్ల రేషన్ కార్డు ఉంటేనే కేంద్ర సంక్షేమ పథకాలు అందుతాయి . తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాగో ఇవ్వరు ..కనీసం కేంద్ర సంక్షేమ పథకాలు పేదలకు చెందకుండా అడ్డు పడితే ఎలా ? అని ప్రశ్నించారు. వెంటే 3.5 ఎకరాల మాగాణి నిబంధన ను 5 ఎకరాలకు సంవత్సరానికి 1.5 లక్షల ఆదాయం నిబంధన ను 3 లక్షలకు పెంచాలని, యావత్ తెలంగాణ పేద ప్రజల పక్షాన రాష్ట్ర ప్రభుత్వాని ప్రశ్నిస్తూ.. ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

# నల్ల వజ్రం కీర్తి పురస్కారం 2024 అవార్డు అందుకున్న గోలివాడ చంద్రకళ గంగపుత్ర




రామగుండం ఆగస్టు 11, నిజం న్యూస్.పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలో,సామాజిక సేవలో గత 25 సంవత్సరాలుగా మహిళా అభ్యుదయానికి, పర్యావరణ పరిరక్షణకు చేస్తున్న కృషికి గుర్తింపుగా.. తారా ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు సంకె రాజేష్ వారిచే, రామగుండం పోలీస్ కమీషనరేట్ ఏసీపీ ప్రతాప్, ఎన్ సి పి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్, సుంకె రాజు నేత,డాక్టర్ గూడ సాయి చందర్,తారా ఆర్ట్స్ అకాడమీ అవార్డుల కమిటీ గోలివాడ చంద్రకళ గంగపుత్రకి నల్ల వజ్రం కీర్తి పురస్కారాన్ని ప్రధానం చేయడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో.. కాంట్రాక్టర్ కు తీవ్ర గాయాలు



రామగుండం ఆగస్టు 11, నిజం న్యూస్.పెద్దపల్లి జిల్లా: రామగుండం పట్టణంలోని, బీపవర్ హౌ స్ గడ్డమీద రోడ్డు ప్రమాదం జరిగినది ఎన్ టి పి సి కృష్ణా నగర్ కు చెందిన పాపిరెడ్డి అనే కాంట్రాక్టర్, తన ద్విచక్ర వాహనం మీద ఎన్టిపిసికి వైపు వస్తుండగా.. వెనుక వైపు నుంచి లారీ ఢీ అతివేగముగా వచ్చి అతనిని కొట్టింది. దీంతో తీవ్ర గాయాలతో.. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆతనిని అటుగా వస్తున్న.. రామగుండం ఎమ్మెల్యే, పిఏ ఈ ప్రమాదాన్ని చూసి అక్కడ ఆగి, వెంటనే సహాయక చర్యలు తీసుకున్నారు. క్షతగాత్రున్ని అంబులెన్స్ లో ఆసుపత్రికి పంపించారు. పోలీసులకు సమాచారం అందించారు. వివరాలు తెలియ రావలసి ఉన్నది.

# ఖనీ: భవనం నుంచి పడి సెంట్రింగ్ కార్మికుడి మృతి



రామగుండం ఆగస్టు 11, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని, గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి అదనపు నిర్మాణ భవనం నుంచి పడి, ప్రమాదవశాత్తు సెంట్రింగ్ కార్మికుడు మృతి చెందాడు. ఇతడు కాగజ్ నగర్ కు చెందిన గణేష్ ,ఇటీవల సెంట్రింగ్ పని చేసేందుకు.. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి అదనపు నిర్మాణము పనికోసం వచ్చాడు. రాత్రి భవనంపై పడుకోగా.. తెల్లవారుజామున భారీ వర్షం రావడంతో అతి తొందరగా కిందికి వస్తున్న సమయంలో.. అతడు కిందికి పడిపోయాడు. తలకు తీవ్ర గాయమై వెంటనే అక్కడికక్కడే మరణించాడు. ఇప్పటివరకు ఈ విషయం గోప్యంగా ఉంచిన, ఇప్పుడిప్పుడే పోలీసులకు సమాచారం అందినది. దీనిపై కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నారు.

# వేలుబేల్లి లో జరుగుతున్న బోదకాల వ్యాధి నివారణ ప్రోగ్రాం గురించి ఆకస్మికంగా తనిఖీ చేసిన పి వో డా. సుధీర్ రెడ్డి



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు11(నిజం న్యూస్ ) కొత్తగూడ మండలం వేలుబెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ ప్రజలకు బోధకాల వ్యాధి నివారణ మాత్రలు ఇస్తున్నారా లేదా అని ఆకస్మికంగా తనిఖీ చేసిన పి వో డా. సుధీర్ రెడ్డి కార్యక్రమం వివరాలు గురించి డాక్టర్ ఎం. ప్రత్యుష,ఎం ఎల్ హెచ్ పి తెరిస్సా ను వివరాలు అడిగి తెలుసుకున్నారు అలాగే ఏవిధంగా మాత్రలు వేసుకుంటున్నారో చూశారు. వారికీ తగు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమం లో డాక్టర్ ప్రత్యుష, ఎం ఎల్ హెచ్ పి తెరిస్సా సర్పంచ్ వెంకట లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి మరియు ఏ ఎన్ ఎం, ఆశావర్కర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆటో ట్రాలీలో అక్రమంగా తరలిస్తున్న.. సింగరేణి సంస్థ స్క్రాప్ ను పట్టుకున్న అధికారులు



రామగుండం ఆగస్ట్ 11, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని పట్టణములోని, సింగరేణి సంస్థ ఆర్ జీ -1 పరిధి గోదావరి ఖని ఐదవ ఇంక్లైన్ ఏరియా సమీపంలో ..ఆటో ట్రాలీలో అక్రమంగా తరలిస్తున్న సింగరేణి సంస్థ స్క్రాప్ ను అధికారులు నిగా పెట్టి పట్టుకున్నారు. సంస్థకు సంబంధించిన 6,000 రూపాయల విలువగల, 300 కిలోల స్క్రాప్, ఉన్న ట్రాలీని స్వాధీనం చేసుకున్నట్లు సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తెలిపారు. అనంతరం ఈ ట్రాలీని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు అప్పగించినట్లు జమేదార్ గుండుబోయిన ఊదేలు పేర్కొన్నారు.

# అమెరికాలోముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బేటీ అయిన గార్ల మండల నివాసి



గార్ల, ఆగస్టు 11, నిజం న్యూస్:- అమెరికాలో పర్యటిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి మంత్రి శ్రీదర్ బాబు ను గార్ల మండలం గోపాలపురానికి చెందిన బత్తుల సత్యనారాయణ ఆగస్టు 11న బేటీ అయ్యారు. బత్తుల సత్యనారాయణ మండలంలోని గోపాల పురంలో జన్మించి, అమేరికాలో సాఫ్ట్వేర్ కంపెనీని నిర్వహిస్తు స్థిరపడి గోపాలపురం గ్రామంలో అనేక సామాజిక కార్యక్రమాలు ఎంతో తోడ్పడుతూ ఉంటారు. తెలంగాణలో పెట్టుబడుల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేటీ అయ్యారు. రేవంత్ రెడ్డి కి కలవడం గోపాలపురం గ్రామంలో ఆనందంతో ప్రజలు బానసంచాలు పేల్చారు. మండలంలోని పలువురు మేధావులు అఖిలపక్ష నాయకులు పుర ప్రముఖులు సత్యనారాయణకు అభినందనలు తెలిపారు.

# వర్గీకరణ సాధించిన గణాత మందకృష్ణ మాదిగకు ఘనంగా పాలాభిషేకం



ఇల్లంతకుంట ఆగస్టు 11(నిజం చెపుతాం) రాజన్న సిరీసిల్లా జిల్లా ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామములో ఎంఆర్పిఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్ అధ్వర్యం లో మందకృష్ణ మాదిగ అన్నకి ఘనంగా పాలాభిషేకం చేశారు ఎస్సీ వర్గీకరణ సాధించిన గణాత మందకృష్ణ మాదిగ అని అన్నారు ఈ కార్య క్రమం లో గ్రామ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వైన్ షాపులా...?బార్ అండ్ రెస్టారెంట్ లా...?

**- వైన్ షాపులలో అనుమతి లేకుండా సిట్టింగ్ ఏర్పాటు చేసి మద్యం అమ్మకాలు..!**

**-వైన్ షాపులో బార్ అండ్ రెస్టారెంట్స్ నడుపుతున్నారా..!**

**-డిజిటల్ మనీ ట్రాంజెక్షన్ లేకుండా ఎగనామం...!**

**-నగదు ఇస్థే నే మద్యం విక్రయాలు.**

**-లిక్కర్ సేల్స్ లో బ్లాక్ మనీ దందా..!**

**-చోద్యం చూస్తున్న అధికారులు..!**









బయ్యారం:ఆగష్టు.11.(నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రంలో ఆబ్కారి శాఖ అనుమతితో మూడు వైన్ షాపులు టెండరు ద్వారా ఏర్పాటు చేశారు.టెండరు ద్వారా దక్కించుకున్న శ్రీరామ,సమ్మక్క సారక్క, కనకదుర్గ వైన్ షాపులు మద్యం విక్రయాలను సిట్టింగ్ పర్మిషన్ లేకుండానే సంబంధిత యజమానులు యదేచ్చగా సిట్టింగ్ ఏర్పాటు చెసి మద్యం విక్రయిస్తున్నారు.మద్యం కొనుగోలుదారులు నగదు చెల్లింపులు డిజిటల్ మనీ ట్రాన్సాక్షన్ లేకుండానే నిర్వాహకులకు నగదు ఇస్తేనే మద్యం ఇస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. డిజిటల్ ఇండియా అంటూ అంత డిజిటల్ మయంగా మారిన ఈరోజుల్లో వైన్ షాపుల నిర్వాహకులు మాత్రం వారి బ్యాంకు ఎకౌంట్లు సేవలు కాకుండా నగదును తీసుకొని మధ్య విక్రయాలు చేపడుతూ బ్లాక్ మనీ దందా చేస్తున్నట్లు పలు ఆరోపణలు ఉన్నాయి.సంబంధిత అధికారుల కనుసనల్లోనే ఈ తతంగం అంతా జరుగుతున్నట్లు సమాచారం.బార్ షాపులకు సిట్టింగ్ అనుమతులు ఆప్కారి శాఖ కల్పించిన అనుమతితోనే వారు నిర్వహిస్తారు.కానీ బయ్యారం మండలంలోని మూడు వైన్ షాప్ నిర్వాహకులు మాత్రం సిట్టింగ్ పర్మిషన్ లేకుండా మధ్య విక్రయాలు చేపట్టడం ఏమిటని పలువురు చర్చించుకుంటున్నారు. ఆప్కారి శాఖ నుండి టెండర్ ద్వారా దక్కించుకున్న వైన్ నిర్వాహకుడు తన ఎకౌంటు నెంబరు ద్వారానే డిజిటల్ లావాదేవీల ద్వారా కరెంట్ అకౌంట్ తో ఈ తతంగం అంతా చేయవలసి ఉండగా మూడు వైన్ షాప్ నిర్వాహకులు సిండికేట్ గా మారి ఒక్కటే బ్యాంకు కరెంట్ అకౌంట్ తీసి మూడు వైన్ షాపుల నిర్వాహకులు వారి మధ్యం లావాదేవీలను గుట్టు చప్పుడు కాకుండా నడిపిస్తున్నట్లు సమాచారం. మద్యం కొనుగోలుదారులకు వారికి కావాల్సిన మందు వైన్ షాపులో ఉంచకుండా వారు అడిగిన మందు బెల్ట్ షాపులో దొరుకుతుందని బహిరంగంగానే చెప్పటం శోచనీయం,వైన్ షాప్ నిర్వాహకులు తమ షాపుల ముందే బెల్ట్ షాపులకు అనుమతులు ఏర్పాటు చేయించి వాటిలో ఆబ్కారి శాఖ నుండి వచ్చే మందులు ఎక్కువ రేటుకు అమ్మకాలు చేసి సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.దీనితో మద్యం వ్యసనపరులకు ఐబి,రాయల స్టాగ్,ఆఫీసర్ ఛాయిస్,సిగ్నేచర్ ఇతర బ్రాండెడ్ మద్యం వైన్ షాపులలో దొరక కుండా,కనపడకుండా,వారి జేబులు చిల్లు చేస్తూ సిండికేట్ మాఫియా స్పిరిట్ మద్యం ను యదేచ్చగా వైన్ షాపుల్లోకి డంప్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి, వైన్ షాపులు బారులు తీసి బెల్టు షాపులకు అమ్మకాలు చేయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.దీనిపై సంబందిత అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసినా ప్రయోజనం లేదని పలువురు వాపోతున్నారు.దీనిపై ఆప్కారి సిఐ చిరంజీవిని ఫోన్ లో వివరణ కోరగా వారు స్పందించలేదు.

# విద్యార్థి మరణానికి అసలు కారకున్ని వదిలేసి చేతులు దులుపుకున్న ఐటీడీఏ అధికారులు పిడియస్ యూ



భద్రాచలం ఆగస్టు 11 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థి మరణానికి కారణమైన అసలు కారకున్ని వదిలేసి ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడికి సహాయకుడిగా ఉన్న వార్డెన్ పై చర్యలు తీసుకొని ఐటిడిఏ అధికారులు చేతులు దులుపుకున్నారని పి డి యస్ యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ, పి డి యస్ యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగల శివప్రశాంత్ అన్నారు. ఆదివారం సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో పి డి యస్ యూ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గిరిజన శాఖలో డిడి స్థాయి జిల్లా అధికారినే అసమర్థతగా ఉండడంతో జిల్లా లో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్ లు కొందరు ఉపాధ్యాయులు నియమ నిబంధనలు తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా ఉంటున్నారని వారి నిర్లక్ష్యం కారణంగా గిరిజన విద్యార్థులు నిండు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని, కొందరు లైంగిక వేధింపులకు గురి కావడం, మరికొందరు విద్యార్థినీలు అవమానాలు భరించలేక సూసైడ్ అగాయిత్యాలకు పాల్పడుతున్న దుస్థితి ఆశ్రమ పాఠశాలలలో కనబడుతుందని, కొందరు ఉపాధ్యాయులు పాఠశాలకు సమయానికి విధులకు హాజరుకాకుండా రియల్ ఎస్టేట్ భూదందా, ఆన్లైన్ మార్కెటింగ్ వ్యాపారానికి పాల్పడుతూ ఉపాధ్యాయ వృత్తికి అవమానకరంగా వ్యవహరిస్తున్నా వీటిని నియంత్రించడంలో అధికారుల వైఫల్యాలు కనబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన శాఖ ఆశ్రమ పాఠశాలలలో పేర్కొని ఉన్న లోప భూష్టతలను జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో పర్యవేక్షణ చేసి గిరిజన విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వారు కోరారు. కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థి మరణం పట్ల జరిగిన నిర్లక్ష్యపు ప్రధానోపాధ్యాయుడిని కాపాడేందుకే గిరిజన శాఖ జిల్లా అధికారిని తీవ్ర ప్రయత్నం చేసి కేవలం సోకాజ్ నోటీసు ఇచ్చి వివరణ కోరడం సరైనది కాదని కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి ఇప్పటికే అనేక సోకాజ్ నోటీసులు ఇచ్చి ఉన్నారని అయినా తనలో ఏమాత్రం మార్పు లేకుండా అనేక తప్పుడు పద్ధతులకు పాల్పడుతూ గిరిజన శాఖ ప్రతిష్టలను దిగజార్చుతున్నాడని అనేక సందర్భాలలో తనపై వచ్చిన అభియోగాలే అందుకు నిదర్శనమని వారు అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారిని పారదర్శకంగా పరిశీలన చేసి పిఓ లాంటి అధికారికి తప్పుడు సంకేతాలు ఇవ్వకుండా వాస్తవ విషయాలని, రిపోర్టును ప్రాజెక్ట్ అధికారి పిఓ కు తెలిపి కొత్తపల్లి పాఠశాలలో విద్యార్థి మరణానికి కారణమైన ప్రధానోపాధ్యాయుడు,వార్డెన్ మరియు వాచ్మెన్ ను సస్పెండ్ చేసి మరణించిన విద్యార్థి కుటుంబానికి ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని విద్యార్థి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గట్టుపల్లి తులసి రామ్, అల్లం సంజు, ఇర్ప నాగేంద్ర, తెల్లం శరత్, వాసం దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి,టిడిపి పార్టీలకు గుణపాఠం తప్పదు

**- మాల మహానాడు అధ్యక్షులు అల్లాడి పాల్ రాజ్**



భద్రాచలం ఆగస్టు 11 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బిజెపి,టిడిపి పార్టీలకు గుణపాఠంతప్పదు.ఆదివారంఉదయంఎస్సీ వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన మాలమృత వీరులకు నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మాలల బాధ్యుడు అల్లాడి పాల్ రాజ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వర్గీకరణ పోరాటంలో మరణించిన కోనంగి.శేషయ్య, దోమతోటి.నారాయణ, రెడ్డి. సత్యనారాయణ నివాళులు అర్పించి,మౌనం పాటించడం జరిగింది.వర్గీకరణ అనేది ప్రభుత్వం నిర్దిష్టంగా,ఆర్థిక సాంఘిక, సామాజిక, అనిచివేతల ను ఆధారంగా చేసుకుని వర్గీకరణ చేయాలని, బిజెపి, టిడిపి చంద్రబాబు, కిషన్ రెడ్డి, లాంటి వారికి రాబోయే రోజుల్లో మాలల నుంచి గుణపాఠం తప్పదని వారు అన్నారు. రాజ్యాంగంలో 341 ఆర్టికల్ పరిగణలోకి తీసుకోకుండా, లోక్సభ చర్చ జరగకుండా తీర్పు ఎలా ఇస్తారని వారు అన్నారు. రాబోయే రోజుల్లో మాలలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం కొనసాగిస్తాం అని హెచ్చరించారు.

# పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జే రమేష్**

**- 12న జరిగే జిల్లా వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి**



భద్రాచలం ఆగస్టు 11 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గ్రామపంచాయతీ కార్మికులు అనేక సంవత్సరాలుగా ఎన్నో ఆందోళనలు పోరాటాలు చేసిన గాని వారి సమస్యలు పరిష్కారం కావడం లేదని అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా జరిగే 12 న ఒకరోజు సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజె.రమేష్ పిలుపు ఇచ్చినారు ఈ సందర్భంగా జరిగిన జనరల్ బాడీని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు అనేక సంవత్సరాలుగా తమనుపర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని అర్హులైన వారిని కార్యదర్శులుగా నియమించాలని జీవో 51ని సవరించాలని విధి నిర్వహణలో చనిపోయిన కార్మికులకు 10 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అందరికీ పిఎఫ్ ఈఎస్ ఐ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ బెన్ఫిట్స్ ఇవ్వాలని ధహన సంస్కారాలకు 30000 రూపాయలు ఇవ్వాలని వయసు మీరిందనే పేరుతో ఉద్యోగాలను తొలగించవద్దని డిమాండ్లతో జరుగుతున్న ఒకరోజు సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలిపిస్తూ గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల ను అనేక భ్రమలు పెట్టిందని ఆనాడు సమ్మె చేస్తున్నప్పుడు ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు టెంట్ దగ్గరకు వచ్చి అనేక హామీలు ఇచ్చారని కానీ ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతున్న ఇంతవరకు వారి డిమాండ్లను నెరవేర్చలేదని పెండింగ్ వేతనాలు ఇవ్వలేదని కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్ లను నెరవేర్చాలని లేనియెడల భవిష్యత్తులో నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించినారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ, నర్సారెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి కాపుల రవి అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు శ్రీనివాస్, సాయి, చెన్నకేశవులు, ప్రేమ్, వర రాజు,విజయ, అనసూయ ఆదినారాయణ ,మనోజ్ రెడ్డి మరియు వందలాదిమంది కార్మికులు పాల్గొన్నారు.

# నూతన మార్కెట్ కమిటీ చైర్మన్కు శుభాకాంక్షలు తెలియజేసిన చెన్నా రెడ్డి



చెన్న రావు పేట్ రిపోర్టర్ ఆగష్టు 11(నిజం న్యూస్ ) నియోజకవర్గం నాయకులు తొగరు చెన్నారెడ్డి నర్సంపేట నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ ను మర్యాద పూర్వక %శీ%గా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు

# నూతన రైస్ మిల్ ప్రారంభించిన ప్రభుత్వ విప్



చందుర్తి ఆగస్టు 11(నిజం న్యూస్): చందుర్తి మండలం ఎనగల్ గ్రామంలో శ్రీ భ్రమరాంబిక రైస్ మిల్ ను ఆదివారం ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు..

# ఆపన్న హస్తం - సీఎం సహాయ నిధి



చందుర్తి ఆగస్టు 11(నిజం న్యూస్): ఆదివారం రోజు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చందుర్తి మండలానికి సి.ఎం.సహాయనిధి ద్వారా మంజూరైన 20 లబ్ధి దారులనుండీ ఎన్గల్ గ్రామానికి చెందిన ఇద్దరికీ రూ:లు 35000, మాల్యాల గ్రామానికి చెందిన ముగ్గురికి రూ:103000 పంపిణీ చేసారు.మిగతా చెక్ లు స్థానిక నాయకత్వం పంపిణీ చేస్తారని తెలిపారు.

# సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు



(సత్తుపల్లి కాంసెన్సీ నిజం న్యూస్)...11.8.2024... నా కల్లూరు మండలం పడమటి లోకవారం లో హై స్కూల్ ఆవరణలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ జన్మదిన వేడుకల్లో పడమటి లోకవారం గ్రామ కాంగ్రెస్ నాయకులు కళ్యాణపు వెంకటేశ్వరరావు వై వెంకట్ రెడ్డి పుచ్చకాయల శ్రీనివాసరావు రవి హరికృష్ణ కోలా నరసింహారావు బొడ్డు రాములు, కోలా కృష్ణయ్య గని ఎన్ కోటేశ్వరరావు టీ నరసింహారావు ఆముదాల వెంకటేశ్వరరావు భాస్కరరావు రెక్క తదితరులు పాల్గొని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు విజయవంతంగా చేస్తూ అదే విధంగా జన్మదిన వేడుక భాగంగా విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు పుస్తకాలు పంపిణీ కూడా పడమటి లోకవరం కాంగ్రెస్ నాయకులు చేసినారు అదేవిధంగా కేకు కటింగ్ చేస్తూ ఎమ్మెల్యే ఇలాంటి జన్మదిన వేడుకలు మరి ఇంకా ఎన్నో చేసుకోవాలని మనసారా కోరుకుంటూ ఆ దేవుని ప్రార్థిస్తున్నాం ఇట్లు పడమటి లోకవరం

# గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు బోనాల నాగ సూర్యనారాయణ ఘనంగా సన్మానించిన గ్రీన్ భద్రాద్రి



భద్రాచలం ఆగస్టు 11 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు బోనాల నాగ సూర్యనారాయణ ఘనంగా సన్మానించిన గ్రీన్ భద్రాద్రి టీమ్ 2024 - 2025ఈరోజు జరిగిన ఒక కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులుబోనాల నాగ సూర్యనారాయణ 2024 - 2025 సంవత్సరంలో గ్రీన్ భద్రాద్రి సంస్థ మొక్కలు నాటడానికి 5,000 రూపాయలు విరాళం అందించారు. విరాళం ఇచ్చిన బోనాల నాగ సూర్యనారాయణ ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు ఆకిశెట్టి ఉమా శంకర్ నాయుడు, పామరాజు తిరుమలరావు, గమిడి సత్యనారాయణ, పసుపులేటి పద్మారావు, కందాల జ్యోతికుమార్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్

**- గెస్ట్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర నాయకులు సదానందం గౌడు**
**- అతిథుల పై ఎందుకీ వివక్షా?**
**- 15 రోజులైనా కంటిన్యూ చేయడం లేదు ?**
**- మంత్రుల మాటలకు విలువలేదు.**
**- ఇంటర్ బోర్డు కమీషనర్ పట్టించుకోదు**
**- క్లాసులు లేక నష్టపోతున్న పేద విద్యార్థులు.**
**- ప్రభుత్వ ఇంటర్ విద్యను బలహీనం చేస్తున్నారు.**



కల్వకుర్తి ఆగస్ట్ 11 ప్రతినిధి సిద్దిక్ ( నిజం చెపుతాం ):-ఇంటర్ బోర్డు అధికారులు తీరు పై రాష్ట్ర వ్యాప్తంగా సర్వత్రా విమర్శలు తెలంగాణ రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత పది సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్న 1654 మంది అతిథ్యాపకులను కంటిన్యూయేషన్ కొనసాగించి ఉద్యోగ భద్రత కల్పించాలని సామాజిక విద్యావేత్త గెస్ట్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర నాయకులు సదానందం గౌడు డిమాండ్ చేశారు . పాఠాలు బోధించాల్సిన లెక్చరర్స్ చెప్పులు అరిగేలా ఆఫీసుల చుట్టు తిరుగుతూ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఇంటర్ బోర్డు కమీషనర్, ప్రిన్సిపాల్ సెక్రటరీలకు వినతిపత్రాలు అందజేసి 15 రోజులు అవుతున్న అతిథుల కంటిన్యూయేషన్ పై ఇవాల రేపు అంటూ కాలం వెళ్ళదీస్తున్నారు. ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు యొక్క ఆదేశాల మేరకు జేఎల్ రిక్రూట్మెంటుతో సంబంధం లేకుండా అతిథి ఆధ్యాపకులను మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారము 42,000 జీతం అందించి సూపర్ న్యూమరీ పోస్టుల ద్వారా ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ కళాశాల బలోపేతానికి అతిథి ఆధ్యాపకులు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది .కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాము , చక్కటి రిజల్ట్ ని తెప్పించాము ,విద్యార్థులు తల్లిదండ్రుల అధికారం నుండి ప్రశంసలు పొందుతున్నాము. జీతాలు సక్రమంగా సమయానికి రాకపోయినా నిజాయితీగా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నాము. అలాంటి గెస్టు లెక్చరర్స్ ని కంటిన్యూయేషన్ ఇచ్చి సుపర్ న్యూ మరీ పోస్టుల ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని గెస్టు లెక్చరర్స్ సంఘం రాష్ట్ర నేత సదానంద గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సంస్కృతిక కార్యక్రమాలు శ్రీవారి పాదాలు,భరతనాట్యం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11,( నిజం న్యూస్)ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం శ్రీ వారి పాదాలు భరతనాట్యం డాన్స్ అకాడమీ గురువర్యులు రమాదేవి శిష్య బృందం ఆదివారం భరతనాట్య ప్రదర్శనలో భాగంగా పుష్పాంజలి, గణేశా ప్చరత్నం, గజవదాన, కృష్ణం కలయసఖి, జతిస్వరం, కావడి చిందు, అన్నమాచార్య కీర్తనలు, కంజదళాయతాక్షి స్తోత్రం, ఆనంద నర్తన గణపతిమ్, నటేశ కౌతం, సుబ్రమణ్య కౌతం , తిల్లాన అంశాలను కళాకారులూ స్వాతిక, వైష్ణవి, కార్తీక, నిత్యశ్రీ, శరణ్య, కావ్య శ్రీ, మహేశ్వరి, భార్గవి, కీర్తన, గుంజన్, సంకీర్తన, మంజుల, జ్యోస్నా మొదలైన కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు.

## శాంతి నిలయంకు 2.5 క్వింటాళ్ల బియ్యం వితరణ




బొనకల్, ఆగస్టు 11. నిజం చెపుతాం. మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బోనకల్ లోని మానసిక వికలాంగుల ఆశ్రమం శాంతి నిలయంకు విజయవాడకు చెందిన కీ.శే బొమ్మిన దుర్గామల్లేశ్వర రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు బొమ్మిన యుగంధర్ 15000 రూపాయలు విలువచేసే 2.5 క్వింటాళ్ల బియ్యం వితరణ చేశారు. ఈ సందర్భంగా శాంతి నిలయం నిర్వాహకులు సిస్టర్ అల్ఫీ, సిస్టర్ బిజిలీ మాట్లాడుతూ 2.5 క్వింటాళ్ల బియ్యం అందజేసిన బొమ్మిన యుగంధర్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరు మానవత్వంతో ఆలోచించి శాంతి నిలయంలో ఉన్న దివ్యంగులకు చేయూత అందించాలని కోరారు. శాంతి నిలయానికి పలు రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, సభ్యులు అన్నవరపు శ్రీనివాసరావు , సోను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన మాల మృతివీరులకు నివాళులు అర్పించడం



భద్రాచలం ఆగస్టు 11 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంమాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన మాల మృతివీరులకు నివాళు లు అర్పించడం జరిగింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి మరియు మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ.పివిరావు.నివాళులర్పించడంజరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాల మహానాడు కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పోరాటంలో మరణించిన కోనంగి శేషయ్య దోమతోటి నారాయణ రెడ్డి సత్యనారాయణ గార్లకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు బిజెపి టిడిపి పార్టీలకు గుణపాఠం తప్పదు రాజ్యాంగంలో 341 ఆర్టికల్ పరిగణ లోకి తీసుకోకుండా లోక్సభ స్వచ్ఛ జరగకుండా తీర్పు ఎలా ఇస్తారని రాబోయే రోజుల్లో మాలలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తారని మాలలపై కక్షగట్టి చంద్రబాబు నాయుడు మాదిగ వర్గానికి కొమ్ము కాయటం అనేది సిగ్గుచేటని ఏపీలో 2000 29 మళ్లీ నిన్ను మాలలు ఓడిస్తారని చంద్రబాబు అంతం మాలలు పంతం చూస్తారని ఈ సందర్భంగా బిజెపి టిడిపి టిడిపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సుమన్ శనిగిరి చిట్టిబాబు శనగ అర్జున్ శ్రీనివాస్ గంగ సంకీర్తన కమల రమాదేవి కుమారి సునీత ఉజ్వల తదితరులు పాల్గొన్నారు.

## మాజీ చైర్మన్ లింగాల. మాజీ ఎంపీటీసీలకు ఘన సన్మానం



బోనకల్ ఆగస్టు 11 నిజం చెపుతాం బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామంలోని సీనియర్ నాయకులు మరియు మండల ఉపాధ్యక్షులు పారా ప్రసాద్ గ్రామం నందు బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీలను,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు ని మరియు మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ని మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వ హయాంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని పల్లెలను మరింత అభివృద్ధి చేసుకున్నామని ఈ పాలనా సమయం, సంతృప్తిని కలిగించిందని అన్నారు, ఇంతటి అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు కి, కొండబాల కోటేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హొదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఎన్నిక



కల్లూరు ఆగస్టు 12 (నిజం న్యూస్): కల్లూరు మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా ఖమ్మంపాటి మల్లేశ్వరరావు, జానపాటి రోజ్ వేణు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో సీనియర్ జర్నలిస్ట్ దాసరి డేవిడ్ రాజు అధ్యక్షతన జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఖమ్మంపాటి మల్లేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇచ్చే సంక్షేమ ఫలాలు కోసం కృషి చేస్తానని అన్నారు.ప్రభుత్వం ద్వారా జర్నలిస్టులకు ఇచ్చే సంక్షేమ ఫలాలు సాధించేందుకు డివిజన్,జిల్లా నాయకులతో మాట్లాడి అవి అందరికీ అందే విధంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. జర్నలిస్టులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారికి ఇళ్ళు,ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు.జర్నలిస్టులు ఐక్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించవచ్చని ప్రభుత్వం అన్ని విధాలా జర్నలిస్టులను ఆదుకోవాలని కోరారు.అధికారులు,వివిధ రాజకీయ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు,ప్రజలు జర్నలిస్టులకు సహకరించాలని కోరారు.నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులు ఖమ్మంపాటి మల్లేశ్వరరావు(సూర్య), ఉపాధ్యక్షులు పరిగడుపు బాబురావు (జ్యోతి),ప్రధాన కార్యదర్శి జానపాటి రోజ్ వేణు(ప్రజా జ్యోతి),కోశాధికారి కావేటి రాధాకృష్ణమూర్తి(మనమే సాక్ష్యం),సహాయ కార్యదర్శులుగా ఖమ్మంపాటి అప్పారావు(బిబి టీవీ), నల్లగట్ల గురవయ్య(నిజం), ప్రచార కార్యదర్శి సంగెపు రామకృష్ణ(జ్ఞాన తెలంగాణ),కార్యవర్గ సభ్యులుగా ఇస్లావత్ రాంప్రసాద్ (ధ్వని న్యూస్), మేరుగు వీరభద్రరావు(బద్రి)(మెట్రో 6 న్యూస్),తాళ్లూరి సుమన్ (ప్రభాత సూర్యుడు) సింగిశాల కోటి రత్నం, గౌరవ అధ్యక్షులుగా ఆదూరి ప్రభాకర్ రావు(మనం),గౌరవ సలహాదారులుగా దాసరి డేవిడ్ రాజు(వి5 న్యూస్),లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## రహనుమా సెంటర్ (నాగరిక వికాస్ కేంద్రం) ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్




శేరిలింగంపల్లి, 11 ఆగష్టు ( నిజాం చెపుతాం ) :- శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపునగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రహనుమా సెంటర్ (నాగరిక వికాస్ కేంద్రం) ను శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీతో కలిసి ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రహనుమా సెంటర్ కేంద్రాన్ని ప్రజల సౌకర్యం కొరకు ఏర్పాటు చేసారని ప్రభుత్వ స్కీమ్స్ తో పాటుగా ప్రజలకు ఉపయోగపడే సర్వీస్ లను సద్వినియోగం చేసుకునే అవకాశం ఉందని తెలియచేసారు. ఈ సందర్భంగా నిర్వాహకులను కార్పొరేటర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జమతే-ఇస్లామి-హింద్ ఇక్బాల్ హుస్సేన్, తెలుగు రైటర్ అబ్దుల్ రషీద్, సిటీ ప్రెసిడెంట్ జామతే -ఇస్లామి - హింద్ గ్రేటర్ హైదరాబాద్ ముబాషీర్ అహ్మద్, నిర్వాహకులు ప్రెసిడెంట్ అల్ -ఖైర్ సొసైటీ, జామతే - ఇస్లామి - హింద్ లింగంపల్లి వకీల్ అహ్మద్, ముంతాజ్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ భవాని అమ్మవారి మహాకుంభాభిషేక మహొత్సవంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, 11 ఆగష్టు ( నిజాం చెపుతాం ) :- శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శ్ నగర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ భవాని అమ్మవారి దేవాలయంలో మహా కుంభాభిషేక మహొత్సవమును పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానానికి ముఖ్య అతిథులుగా హాజరైన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కార్పొరేటర్ని శాలువాతో సత్కరించి విజయ దుర్గ భవాని అమ్మవారి చిత్రపటం బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ అశోక్, వైస్ ప్రెసిడెంట్ సత్తి కుమార్, జనరల్ సెక్రటరీ అశోక్ కుమార్, మురుగేష్, హరినాథ్, మహేష్ శ్రీనివాస్, ప్రణీష్, కర్ణ, గుణ శేఖర్, గోపాల్, ధర్మరాజు, మంజునాథ్, ధర్మరాజు, వేలు, శ్రీనివాస్ మరియు పద్మారావు, హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజు, సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మహేష్ చారీ, సుభాష్ రాథోడ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభ

**- ముఖ్య అతిగా పాల్గొన జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్**



నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి ఆగస్టు 11(నిజం చెపుతాం)ఈరోజు జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండల మార్కెట్ యార్డులో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభకు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ పాల్గొని అనంతరం సభా ప్రాంగణానికి చేరుకుని వేదిక మీద ఏర్పాటు చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్, అన్నా భావు సాఠె,బసవేశ్వర్ మహారాజ్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు..మాదిగల మూడు దశాబ్దాల నిరీక్షణ ఫలించిందన్నారు..ఎస్సీ వర్గీకరణతో మాదిగలకు విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు..తెలంగాణ పోరాటంలో మాదిగ విద్యార్థుల తీరు మరువలేనిదన్నారు..ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రయత్నం ఫలించిందని..ఎస్సీ వర్గీకరణ కోసం సీఎం చేసిన కృషి వారు ఇచ్చిన మద్దతుకు ధన్యవాదాలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీకి మాదిగ జాతి రుణపడి ఉంటుందని అన్నారు..వర్గీకరణ విషయంలో బీజేపీకి ఎటువంటి సంబంధం లేదని, నరేంద్ర మోడీ గానీ,బీజేపీ నాయకులకు గానీ ఎటువంటి కృషి చేయలేదన్నారు..సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఏబీసీడీ వర్గీకరణ అమలుపై అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు..ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతోన్న ఉద్యోగ నియామకాల ప్రక్రియలో కూడా మాదిగ, మాదిగ ఉప కులాలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు చర్యలు చేపడుతామని, అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు..రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రజా ప్రభుత్వంలో మాదిగలకు సముచిత స్థానం కల్పించి న్యాయం చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు..ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును క్షుణ్ణంగా పరిశీలించి అధ్యయనం చేసి పరిపూర్ణంగా అమలు అయ్యే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో మాదిగ, దండోరా నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

## నిజామాబాద్ లో వ్యక్తి అదృశ్యం.. బాసరలో మృతదేహం లభ్యం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 11, (నిజం చెబుతాం):- నిజామాబాద్ లో అదృశ్యమైన వ్యక్తి మృతదేహం బాసరలో లభ్యమైనట్లు 4వ టౌన్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. వినాయక్ నగర్కు చెందిన కల్లెపల్లి రాజు(36) ఈ నెల 3న కుటుంబ కలహాలతో ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. ఈ మేరకు కుటుంబీకులు పోలీసులు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేశారు. దీంతో రాజు ఆచూకీ కోసం గాలించగా ఆదివారం బాసరలోని గోదావరి నదిలో శవమై కనిపించినట్లు ఎస్ఐ వెల్లడించారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాల పెంపు

**- మల్టీ పర్పస్ విధానం రద్దు పై కాంగ్రెస్ ఇచ్చిన హామీ అమలు చేయాలి**
**- రేపు జరిగే ఒక్కరోజు సమ్మె ని జయప్రదం చేయండి**
**- సీఐటీయు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఆగస్టు 11 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం రాష్ట్రం లో అధికారం లోకి వచ్చి ఎనిమిది నెలలవుతున్నా,ఎన్నికలకు ముందు గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన వేతనాలు పెంపు,మల్టి పర్పస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రేపు జిల్లా వ్యాప్తంగా ఒక్క రోజు జరిగే సమ్మె ని జయప్రదం చేయాలని గ్రామ పంచాయతీ కార్మికుల %డ% ఉద్యోగుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.జె.రమేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. సారపాక గ్రామ పంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశానికి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై కార్మికులు కోటి ఆశలతో ఉన్నారని,వేతనాలు పెరుగుతాయని,పర్మినెంట్ చేస్తారని,ప్రమాద భీమా సౌకర్యం అమలు చేస్తారని,కార్మికులకు గుదిబండగా మారిన మల్టీ పర్పస్ విధానం రద్దు చేస్తారని గ్రామ పంచాయతీ కార్మికులు ఎదురు చూస్తున్నారని,కానీ ప్రభుత్వం ఆచరణలో సమస్యలేమీ పరిష్కరించడం లేదని అన్నారు.సమస్యల పరిష్కారం కోసం ఈ కాలం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క,కమిషనర్ లను పదే పదే కలిసినా దాటవేసే వైఖరిని ప్రదర్శించారని అన్నారు.రాష్ట్రం లోని అన్ని నియోజకవర్గాల్లో శాసన సభ్యులను కలిసి ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సమస్యలపై మాట్లాడమని వినతి పత్రాలు ఇచ్చామని,ఒక్కరూ మాట్లాడలేదని అన్నారు.పై సమస్యల పరిష్కారానికి చలో హైద్రాబాద్ కార్యక్రమానికి పిలుపునిస్తే,కార్మికులను హైద్రాబాద్ రానివ్వకుండా ఎక్కడికక్కడ అక్రమ అరెస్ట్ లు చేసి,నిర్బంధించారని అన్నారు.గత ప్రభుత్వం మాదిరిగానే కార్మికుల సమస్యల పట్ల ఈ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందని అన్నారు.ఇప్పటికైనా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారం కోసం రేపు (12/8) జిల్లా వ్యాప్తంగా ఒక్క రోజు సమ్మె చేస్తున్నామని,పరిష్కరించని యెడల నిరాహార దీక్షలు చేస్తామని,ఐనా పరిష్కారం చేయకపోతే అన్ని యూనియన్ లను కలుపుకుని నిరవధిక సమ్మె కి వెళ్లాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై గత ప్రభుత్వం లో నిరవధిక సమ్మె లు చేసి కొన్ని ఐనా సాధించుకున్నారని,అదే స్పూర్తి తో రాబోయే కాలం లో ఐక్య పోరాటాలకు సిద్ధమై పరిష్కరించుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు సురేష్,చారి,రాము,యాకుబ్,లక్ష్మి, లక్మాబీ తదితరులు పాల్గొన్నారు.